తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక : 2 | హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి | బుధవారం 25-6-2025 | పేజీలు : 12 | వెల:రూ.5/

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


శుభాంశు శుక్లా రోదసి యాత్రపై

## వీడిన సస్పెన్స్.. ముహూర్తం ఫిక్స్



తెలుగు వెలుగు ప్రతినిధి

పదే పదే వాయిదాల తర్వాత, భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్శు శుక్లా రేపు అంతరిక్షంలోకి వెళ్లవచ్చని నాసా ప్రకటించింది. యాక్సియం-4 మిషన్( ద్వారా శుభాన్శు శుక్లా నింగిలోకి వెళ్లనున్నారు. మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు శుక్లా నింగిలోకి పయనం కానున్నారు. యాక్సియం-4 విషన్ ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టాయి. ఇప్పటికే శుభాంశు రోదసియాత్ర పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. నాసా, ఆక్సియమ్ స్పేస్, స్పేస్ఎక్స్ ఇప్పుడు జూన్ 25, బుధవారం

మిగతా 2

ఎయిర్ ఇండియా విమానంలో

## ఏడుగురికి అస్వస్థత




8

అసెంబ్లీలో చర్చకు

# కేసీఆర్ సిద్ధమా?

ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణాజలాలపై చర్చిద్దాం

గతంలో మీరు సంతకాలు చేసిన కాగితాలన్నీ అసెంబ్లీ ముందుంచుతా

చంద్రబాబుతో అంటకాగాలనుకుంటే అక్కడే ఉండేవాణ్ణి కదా?

రైతు సెంటిమెంట్‌తో మీరు వేల కోట్లకు అధిపతులయ్యారు..

రాష్ట్రానికి 8 లక్షల కోట్ల అప్పుమిగిల్చారు..

రైతునేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,

: 'గోదావరి బనకచర్లపై శాసనసభలో చర్చకు పెడదాం, స్పీకర్‌కు లేఖ రాస్తే మీరు చెప్పిన తారీఖున అసెంబ్లీ పెట్టించే బాధ్యత మా మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు.. చర్చకు ప్రతిపక్షనేత కేసీఆర్ సిద్ధ మా?' అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దామని, గతం లో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతానని పేర్కొన్నారు'ప్రజలకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా.. ఆలోచ న చేయాలి..అంచనా కట్టండి.. బేరీజు వేయండి.. పదేళ్ల వాళ్ల పాలన ఎలా ఉం దో.. 18 నెలల మా పాలన ఎలా ఉందో చర్చ పెట్టండి..' అని పిలుపునిచ్చారు. కాళేశ్వరం కూలేశ్వరమై లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయని, ప్రాజెక్టు కూలిపోయినందుకు బీఆర్ఎస్ నేతలను కాళేశ్వరంలో నే ఉరితీసినా తప్పులేదని అక్కడి రైతాంగం అంటున్నది నిజం కాదా అని సీఎం రేవంత్ నిలదీశారురైతుభరోసా విజయవంతమైన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో సెక్రటేరియట్ దగ్గర గల రాజీవ్‌గాంధీ విగ్రహం దగ్గర రైతునేస్తం సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారని, తాను

మిగతా 2

త్వరలో యూఎస్,ఈయూలతో

## వాణిజ్య ఒప్పందాలు ఖరారు



తెలుగు వెలుగు ప్రతినిధి

నిర్మలా సీతారామన్

అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ)లతో ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కోసం చర్చలు వేగవంతంగా జరుగుతున్నాయని, త్వరలో తుది ఒప్పందం పూర్తవనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం అన్నారు. 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల ఎగుమతుల లక్ష్యాలను సాధించడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత ప్రభుత్వం ఇప్పటికే యూఏఈ, ఆస్ట్రేలియా, నాలుగు దేశాల ఈఎఫ్‌టీఏ(యూరో పియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్) కూటమితో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది. యూకేతో చర్చలు పూర్తయ్యా యని, యూఎస్, యూరోపియన్ యూనియన్‌తో చర్చలు తుది దశకు చేరుకున్నాయి. త్వరలో ముగింపునకు వస్తాయని ఆర్థిక మంత్రి తెలిపారు. ఇప్పుడు మరిన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పం దాలను ముగించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ ట్రేడ్ కాన్‌క్లేవ్ ప్రారంభ ఉపన్యాసంలో చెప్పారు. దేశ ఎగుమతులకు సంబంధించి వస్తువులు, సేవల మొత్తం ఎగుమతులు 2024-24లో 825

మిగతా 2

# కాల్పుల విరమణ!

ఒప్పందాన్ని అంగీకరించిన ఇరాన్, ఇజ్రాయెల్

24 గంటల్లో యుద్ధం ముగుస్తుందని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఇరు దేశాల పరస్పర దాడులపై ట్రంప్ ఆగ్రహం

తక్షణమే యుద్ధం ఆపాలంటూ ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు

యుద్ధానికి తెరపడినట్టేనా?



ఆ వ్యాఖ్యలపై రాహుల్

## గాంధీకి ఎన్నికల సంఘం లేఖ



2

# షాద్ నగర్‌లో సూత్రధారి ఎవరు..?

ఆడు దొరికితే దబిడి దిబిడే...!

ఫోన్ టాపింగ్ విషయంలో నేతలు సీరియస్..

భార్య భర్తలు సంభాషణలు కూడా వింటారా..?

కిందిస్థాయి నేతలను కూడా వదలని వైనం..

సూత్రధారులు షాద్ నగర్ లోనే ఉన్నారా..

ఫోన్ ట్యాపింగ్ పై ఎన్నెన్నో అనుమానాలు..

ఇప్పటికే ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరుల స్పందన







షాద్ నగర్: ఫోన్ అన్నాక ఎన్నెన్నో వ్యక్తిగత వ్యవహారాలు ఉంటాయి.. భార్యాభర్తల మధ్య సరదా సంభాషణలు సాగుతుంటాయి.. అలాంటిది ఏకంగా గల్లీ లీడర్ మొదలుకొని, పెద్ద లీడర్ దాకా అందరి ఫోన్లను ట్యాపింగ్ చేశారు.. వారి వ్యక్తిగత వ్యవహారాలను బయటకు తీసి ఆగమాగం చేశారు.. ఇంత జరుగుతున్న అధికారులు వేడుక చూశారు.. ప్రస్తుతం ఈ వ్యవహారంపై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నాయకులు సీరియస్ అవుతున్నారు. అసలు దీనికి సూత్రధారి

మిగతా 2

ఉగ్రవాదంపై భారత్

## కఠిన వైఖరి.. ప్రధాని మోదీ



8

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## విముక్తి పోరాటాలకు చివరిరోజులా?

నిత్యం దండకారణ్యం బుల్లెట్ల చ ప్పుళ్లతో దద్దరిల్లుతున్నది. మావోయిస్టులకు పోలీసులకు మధ్య కొన్ని రోజు లుగా తుపాకుల మోత మోగుతున్నది. మొన్న మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి (చీఫ్) సంబాల కేశవరావు, నిన్న చర్చ ల ప్రతినిధి చలం సుధాకర్, నేడు మరో ప్రతినిధి ఏవోబీ, ఆంధ్ర కార్యదర్శి గాజర్ల రవి గణేష్ అశువులు బాశార2024 అ క్టోబర్ 7న ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మావోయిస్టుల కార్యకలాపా లు ఉన్న రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గడ్, బీహార్, జార?ండ్, ఒడిశా, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, చీఫ్ సెక్రెటరీలు, డీజీపీలతో జరిగిన సమావేశ సారాంశంలో భాగంగా 31 మార్చి 2026 లోపు తీవ్రవాదులను ఏరి వేయాలని ఆపరేషన్లను ముమ్మరం చేశారు.మునుపెన్నడూ లేని విధంగా యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో నాడు సల్వా జుడుం వలె సాయుధ బలగాలకు బ్యాక్ బోన్‌గా డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) కీలక భూమిక పోషించి, భారత ప్రభుత్వం వామపక్ష తీవ్రవాద రహితమే లక్ష్యంగా పని చేస్తున్నది. మావోయిస్టుల కంచుకోటను ఛేదించింది. నాడు 2009లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నక్సలిజాన్ని అత్యంత తీవ్రమైన అంతర్గత భద్రతా ముప్పుగా అ భివర్ణించారుఅయితే మావోయిస్టులు డ్రోన్లను ఉపయోగిస్తూ సీఆర్పీఎఫ్ బలగాల సమాచారం తెలుసుకొని దాడులు చేస్తున్నారని ప్రభుత్వం అప్రమత్తమైంది. అందుకే ఆచూకీ కనుగొనేందుకు ప్రభావిత ప్రాంతాల్లో సులువైన ప్రయాణం కో సం 14,400 కి.మీ. పొడవున రోడ్లతోపాటు మావోయిస్టులు వాడుతున్న సాంకే తికతను విచ్ఛిన్నం చేసేందుకు అడుగడుగునా మొబైల్ టవర్లు నిర్మించింది. ఆపరే షన్ కగార్ ఆపాలని, శాంతి చర్చలు జరపాలని ప్రజాస్వామ్య వాదులు రోడ్డు ఎ క్కారు.నాడు మావోయిస్టు పార్టీ బలంగా విస్తరించినప్పుడు జరిగిన చర్చల్లో పాల్గొ న్న రియాజ్, రామకృష్ణ, చలం, గాజర్ల రవి ఏ ఒక్కరు మిగలలేదు. శత్రువు బలహీనంగా ఉన్నప్పుడే దాడి చేయాలనే వ్యూ హం బలంగా కన్పిస్తున్నది. అందుకే మా వోయిస్టులు శాంతిచర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ కేంద్రం సిద్ధంగా లేదనేది స్పష్టమ వుతున్నది'ఆపరేషన్ కగార్' ద్వారా 17 నెలల్లో 540 మంది మావోయిస్టులు, సా మాన్య ఆదివాసీలు, పోలీసుల మరణాలు నమోదైనాయి. ఈ మధ్యకాలంలో అయితే మరింత భారీ నష్టం జరగడానికి దంతెవా డ కేంద్రంగా డీఆర్‌జీలో మాజీ నక్సల్స్, కోవర్టులు, స్థానిక యువతతో మహిళా కమెండోలను ఏర్పాటు చేసుకొన్నారు. ఇలా ప్రతి ఆపరేషన్ సక్సెస్ అవుతున్నదిసామ్యవాద స్ఫూర్తికి అంతరాయం సోషలిస్ట్ రాజకీయ స్ఫూర్తి తగ్గితే బూ ర్జువా రాజకీయ చైతన్యం పెరుగుతుంది. బూర్జువా ధోరణి తగ్గితేనే సోషలిస్ట్ చైత న్యం పెరుగుతుంది. ఒక బూర్జువా పార్టీని కాదని మరొక పార్టీని ఎత్తిపట్టడం సోషలిస్ట్ రాజకీయ చైతన్యం అనిపించుకోదు. అది బూర్జువా ధోరణియే అవుతుందిఒక కమ్యూనిస్టు సంస్థ లేదా వ్యక్తి వేర్వేరు కారణాలతో తాత్కాలిక ప్రయోజనాల కోసం సోషలిస్టు చైతన్యాన్ని నిర్లక్ష్యం చేసి, బూ ర్జువా ప్రేరణ ప్రాతిపదికగా పనిచేయడం అంటే సదరు రాజ్యాధికారాన్ని మరింతగా స్థిరపరచడమే అవుతుందినాడు కాంగ్రెస్, నేడు బీజేపీ ప్రభుత్వాలు మావోయిస్టుల కీలక నాయకులను, కార్యకర్తలను మట్టుబెట్టి, అరెస్టు చేయడంలో థండర్ బోల్ట్ దళాలు, సీఆర్పీఎఫ్, గ్రేహౌండ్స్, ఎస్టీఎఫ్ బలగాలు, ఇన్ఫార్మర్ వ్యవస్థ అన్నింటినీ పటిష్టం చేసుకొని విజయం సాధించారు.'2003లో చంద్రబాబుపై క్లైమోర్ మై న్స్‌తో దాడి, దండకారణ్యంలో భాగమైన ఛత్తీస్‌గడ్‌లో 2010లో చింతల్‌నార్ ఆదివాసీ గ్రామం వద్ద మావోయిస్టులు జరిపి న మెరుపు దాడిలో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లపై దాడి సూత్రధారి సంబాల కేశవరావే' అనే ప్రచారం జరిగింది. ఆ రోజుల్లో ఆ సంఘటన పెద్ద సంచలనం సృష్టించింది. తదుపరి దేశ వ్యాప్తంగా మావోయి స్టు సాయుధ దళాలకు శిక్షణ ఇచ్చే దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కీలక నా యకుడు అరెస్ట్ కావడం, శత్రువు నీడను పసిగట్టే అధునాతన టెక్నాలజీ లేకపోవ డం, కర్రెగుట్టలో తల దాచుకున్న వేళ భారీనష్టాన్ని చవిచూడాల్సి వచ్చింఛత్తీస్‌గడ్ సీఎం మావోయిస్టులతో చర్చలకు సిద్ధం అని ప్రకటించారు. తమ డిమాండ్లు అంగీకరిస్తే తాము చర్చలకు సిద్ధమని ప్రకటిం చిన నెల రోజుల్లోనే పలు ఎన్‌కౌంటర్లలో ఎందరో నెలకొరిగారు. ఏ క్షణంలో ఎక్కడ తుపాకులు పేలుతాయోనని ఉక్కిరి బిక్కిరితో ఆదివాసీ బిడ్డలు గడుపుతున్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేయడానికి శాంతి చర్చల పేరుతో ముఖ్యమం త్రు లు వారి నిఘా వ్యవస్థలతో దారుణమైన ఘాతుకానికి ఒడిగట్టారనే అభిప్రాయం ప్రజల్లో నెలకొందిమార్క్సిజం అనే సి ద్ధాంతం చైతన్యంతో అర్థం చేసుకొని విప్లవాలను విజయవంతం చేయడానికి మార్గదర్శకత్వం చేస్తుంది. కానీ అలాంటి చైతన్యవంతమైన పాత్ర వహించకుండా, కా లం చెల్లిన పాత విధానాలనే పట్టుకొని మొండిగా కొనసాగడం, శాంతి చర్చలకు సిద్ధమై, శత్రువును గుర్తించక ఎదురెల్లడం వల్ల విప్లవానికి, ఉద్యమానికి తీవ్ర నష్టం జరిగిందనే అభిప్రాయం ప్రజాస్వామ్యవాదుల్లో వ్యక్తమవుతున్నది. సమస్యలతో ముడిపడిన కమ్యూనిజమావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పె షల్ జోనల్ కమిటీ సభ్యులు ఎన్‌కౌంటర్ కావడం, అనేక ప్రాంతాల్లో అరెస్టు కావ డం మరి కొందరు లొంగిపోవడం, ఆరో గ్యం సహకరించక మావోయిస్టు ఉద్యమం ఒకడుగు ముందుకు నాలుగు అడుగులు వెనుకకు అన్నట్టుగా సంకేతాలు స్ప ష్టంగా కన్పిస్తున్నాయి. తూర్పు కనుమల్లో స్థావరాలకు తీవ్ర నష్టం వాటిల్లినా, పశ్చి మ కనుముల్లో కొత్తగా నిర్మించుకుందామన్న వారి ఆశ మంత్రి అమిత్ షా దూకు డు నిర్ణయాలతో అడుగంటింది.ఆపరేషన్ కగార్‌తో ఇంత రక్తపాతం అవసరమా? సాంకేతికంగా . శత్రువు బలంగా ఉన్నప్పుడు తన గెరిల్లా, మిలటరీ ప్లాటూన్లను సకారాత్మక పనులకు ఉపయోగించడమే సముచితంగా ఉంటుంది.

# షాద్ నగర్‌లో సూత్రధారి ఎవరు..?

మొదటి పేజీ తరువాయి

ఎవరు..? షాద్ నగర్ లోనే ఉన్నాడా..? ఉంటే తెలుసుకోవాలి..? తెలిస్తే అతగాడికి రాజకీయమే లేకుండా చేయాలి.. వాడికి దబిడి దిబిడే.. అంటూ కొందరు ఉగ్రూతలగుతున్నారు.. ఇప్పటికే వ్యవహారంపై పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ దీని వెనుక ఎవరు ఉన్న చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన సంగతి విదితమే. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నేతల తీరు ఇది..

ఇలా మొదలైంది..

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సమయంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇది ఎమ్మెల్యేలు ,మంత్రులకు మాత్రమే పరిమితం కాలేదు. ఎన్నికల సమయంలో పోటీ చేసిన నాయకులు, వారితో కీలకంగా ఉండే నాయకుల ఫోన్లను కూడా ట్రాప్ చేశారు. షాద్ నగర్ విషయానికి వస్తే బిజెపి నాయకుడు, ఎన్నికల సమయంలో వేరే పార్టీ నుంచి పోటీలోకి దిగిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు సమాచారం రావడం, విచారణ అధికారులు అతన్ని విచారించేందుకు పిలవడం మొదటి సంచలనం. ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందుర్గు పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, షాద్ నగర్ పట్టణ మైనారిటీ నాయకుడు జమ్రుద్ ఖాన్, పట్టణ మాజీ కౌన్సిలర్ శ్రావణి, గిరిజన విభాగం నాయకుడు పి రఘునాయక్ లకు ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారికంగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి సమాచారం వచ్చిన విషయం విధితమే. అదేవిధంగా ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, నాయకులు బాబర్ ఖాన్, శ్యామ్ సుందర్ రెడ్డి.. ఇలా చాలామంది ఫోన్లు టాపింగ్ కు గురైనట్లుగా అనుమానాలు ఉన్నాయి. దీనితో ఈ వ్యవహారం నియోజకవర్గంలో ఒక్కసారిగా సంచలనంగా మారింది. ప్రతి నోట ప్రస్తుతం ఇదే చర్చ జరుగుతోంది.

ఈ వ్యవహారంపై మీడియా సమావేశం ద్వారా ఎమ్మెల్యే శంకర్ ఘాటు వ్యాఖ్యలే చేశారు. ఇంత చిల్లర బుద్ధులు ఉంటే ఇలాంటి పాపాలకు పాల్పడతారని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఎన్ని దుర్మార్గాలు చేశారో అంత అనుభవిస్తున్నానని ఇంకా భవిష్యత్తులో అనుభవిస్తానని జోస్యాన్ని ఎమ్మెల్యే శంకర్ ఇటీవల మీడియా ముందు ప్రస్తావించారు. దీనికి బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రజా కోర్టులో కూడా తగిన గుణపాఠం నేర్పాలని ఎమ్మెల్యే ఇటీవల సూచించారు.

ఇక పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ భార్యాభర్తల సంభాషణలు కూడా వింటారా? ఇదెక్కడి దుర్మార్గం అంటూ ఆమె కూడా స్థానిక మీడియాతో మాట్లాడారు. దీని వెనుక ఎవరున్నారో ముందుగా కనిపెట్టాలని ఈ విచారణ కఠినంగా జరగాలంటే సిబిఐ అప్పజెప్పాలని ఆమె స్థానిక మీడియాతో కూడా మాట్లాడారు.

గతంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, కార్యకర్త స్థాయి నుండి ఇతర నాయకుల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయని ఆమె పేర్కొన్నారు. వాళ్లను కనిపెట్టి వదిలే ప్రసక్తే ఉండకూడదని ఆమె మీడియాతో హెచ్చరించారు.

షాద్ నగర్ లో అసలైన సూత్రధారి ఎవరు..?

ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో షాద్ నగర్ నియోజకవర్గానికి సంబంధించి ప్రధాన సూత్రధారి ఎవరు..? అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈ వ్యవహారంలో స్థానికంగా ఓ యువ నాయకుడు ఉంటారనే వాదన వినిపిస్తుంది. ప్రస్తుతం ఆ ఈ తతంగం నడిపిన వ్యక్తి ఎవరై ఉంటారు..? అనే దానిపై పోలీసు విచారణ వేగవంతంగా జరుగుతోంది. ప్రస్తుతం ఈ వ్యవహారం పట్ల అన్ని పార్టీలు ఆందోళనతో ఉన్నాయి. నిజంగా స్థానికంగా ఇలాంటి కుట్రలకు పాల్పడ్డ వ్యక్తుల పేర్లు గనుక బయటికి వస్తే పెద్ద ఎత్తున వివాదం చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు. మరోవైపు ఈ వ్యవహారంపై వేగంగా విచారణ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల ద్వారా ఈ విషయం వెలుగులోకి వస్తుందేమోనన్న ఎదురుచూపులు కూడా ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో స్థానికంగా కొందరు పేర్లు బయటికి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదేవిధంగా ట్రాప్ కు గురైన నాయకుల పేర్లు కూడా ఇంకా వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరి ఎవరెవరి పేర్లు వెలుగులోకి వస్తాయి.. సూత్రధారులు, పాత్రధారులు బయటపడతారా..? ఏం జరుగుతోంది.. ఏం జరగబోతుంది.. అన్న విషయాలు వెలుగులోకి రావలసి ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ప్రతిపక్షాల ఫోన్లు ట్యాపింగ్ చేసే అవసరం ఎవరికి ఉంటుంది ఆ దిశగా ఎవరు ఆలోచించారు ఈ నియోజకవర్గంలో ఎవరెవరి ఫోన్లు ట్యాపింగ్ చేయించారు అనే కోణంలో లోతైన దర్యాప్తు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరు యువ నాయకుడు ఈ దుర్మార్గాలకు పాల్పడ్డాడని ప్రాథమిక సమాచారాన్ని ఓ నాయకుడు సేకరించినట్లు మీడియాకు ఉప్పందించారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడెక్కడ టాపింగ్ జరిగాయి వారి చేష్టలు వెలుగు చూడబోతున్నాయని పేర్కొన్నారు.

# అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబుతో అంటకాగాలనుకుంటే అక్కడే ఉండేవాణ్ణి కదా? రాజీవ్ గాంధీ ఆశీర్వాదం తీసుకునేందుకు ఇక్కడికి ఎందుకు వచ్చేవాడిని అన్నారసోనియమ్మకు నమ్మకద్రోహం చేసిన చరిత్ర కేసీ ఆర్‌ది అయితే తెలంగాణలో ప్రజా ప్రభు త్వం తేవాలని చంద్రబాబును కాదని కాం గ్రెస్‌లో చేరి ప్రజలతో కదం కదం కలిపానన్నారు. రైతుల పేరుతో అప్పులు చేశా రని, దోపిడీ చేశారని, రైతులకు నీళ్లిస్తామని కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. 'రైతుల ముసుగులో, రైతు సెంటిమెంట్‌ను ఆదాయవనరుగా మార్చుకుని వేల కోట్లు సంపాదించుకున్నారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏంటి? మొయినాబాద్‌లో హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్, జన్వాడలో కేటీఆర్‌కు, గజ్వేల్‌లో కేసీఆర్‌కు ఫామ్‌హౌస్‌లు ఎట్లా వచ్చా యి..? మీరు వేల కోట్ల అధిపతులయ్యారు.. రాష్ట్రానికి 8 లక్షల కోట్ల అప్పు ఎలా అయ్యింది..' అని ప్రశ్నించారు. పదేళ్లలో ని జాం నవాబుల కంటే ధనవంతులయ్యారని, కానీ ధనిక రాష్ట్రమైన తెలంగాణ దివాళా తీసిందని సీఎం మండిపడ్డారు. 60వేల ఉద్యోగాలు ఇచ్చాం..పదేళ్లు వాళ్లు చేయలేనిది తాము మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశామని, లెక్కబెట్టుకుంటామంటే ఎల్బీ స్టేడియంలో తలలు లెక్కగట్టి అప్పచెప్పి నిరూ పిస్తా అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ కాంట్రాక్టర్లకు 2 లక్షల కోట్లు చెల్లించారని, వెయ్యి కోట్లతో పూర్తి కావాల్సిన కల్వకుర్తి ఎందుకు ఆగిపోయిం దన్నారు. రూ.300కోట్లతో పూర్తి కావాల్సిన బీమా, రూ.200కోట్లతో పూర్తి కావాల్సిన నెట్టెంపాడు ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారురూ.6 వేల కోట్లతో పూర్తి కావాల్సిన సీతారామ ప్రాజెక్టు ఎందుకు ఆగిపోయిందని, దేవాదుల పూర్తిచేస్తే 4 వేల ఎకరాలు సాగయ్యేవి అని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులపై సీమాంధ్రులు నిర్లక్ష్యం వహించారన్న కేసీఆర్ పదేళ్లలో ఇంకొక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా అని నిలదీశారు. ఈ దుర్మార్గానికి మీరు, మీ కుటుంబం కారణం కాదా అని సీఎం అన్నారు. లక్ష కోట్లు దోచుకొని, వేల ఎకరాలు ఆక్రమించుకొని బనకచర్ల విషయంలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మా మొదటి ప్రాధాన్యం రైతులే..సచివాలయం సాక్షిగా రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు నేడు పండుగ చేసుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రైతాంగం అండతో చిన్నవయసులోనే తెలంగాణ రాష్ట్రానికి తాను సీఎంగా బాధ్యతలు చేపట్టానన్నారు. ప్రజాప్రభుత్వంలో మా మొదటి ప్రాధాన్యం రైతులని, ఆ తర్వాత మా ఆడబిడ్డలు, ఉద్యమకారులు, విద్యార్థులని సీఎం చెప్పారునాడు కేసీఆర్ రైతుబంధు ఎగ్గొడితే తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.7,625కోట్ల నిధులను విడుదల చేశామన్నారు. గత పాలకులు వడ్లు కొనమని మాట్లాడారని, కానీ ప్రజా ప్రభుత్వంలో మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నామన్నారు. కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేసి తమకు అప్పంచారన్నారు. మామ శకుని అయితే అల్లుడు శనీశ్వరుడని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారశకుని మామకు తగ్గట్టు శనీశ్వర అల్లుడు జమై రైతులకు మీరేం చేశారని మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. నాడు రైతుభరోసా ఇవ్వాలంటే కోకాపేటలో భూములు అమ్మారని, రైతు రుణమాఫీ చేయాలంటే ఔటర్‌రింగ్‌రోడ్డును తెగనమ్మారని, రైతుల పేరుతో అప్పులు చేశారన్నారు18 నెలల్లో 1 లక్షా 4 వేల కోట్లు కేవలం రైతుల కోసం ఖర్చు చేసిన రైతుప్రభుత్వం తమదని, రైతును రాజుగా చేసి వ్యవసాయాన్ని పండుగ చేసిన ప్రజాపాలన మాదని సీఎం చెప్పారు. దీనిపై చర్చకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహి స్తున్నామన్నారు.

# కాల్పుల విరమణ!

టెహ్రాన్/టెల్ అవీవ్/వాషింగ్టన్, జూన్ 24: పశ్చిమాసియా ప్రాంతంలోని ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య సాగుతున్న యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 12 రోజులుగా పరస్పర దాడులు చేసుకున్న ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం తెల్లవారుజామున తన సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో ప్రకటించారుఅయితే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటికీ ఇరాన్, ఇజ్రాయెల్ నిబంధనలు ఉల్లఘించి దాడులు చేసుకోవడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించిందని, ఇజ్రాయెల్ చర్య పట్ల తాను సంతోషంగా లేనని, టెల్ అవీవ్ శాంతించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాల్పుల విరమణలో భాగంగా తక్షణమే ఇరు దేశాలు యుద్ధాన్ని ఆపాలని కోరారు.ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయబోదన్నారు. ఇరాన్ గగనతలానికి వెళ్లిన విమానాలు వెనక్కి తిరిగి వస్తాయని.. ఈ మేరకు ఇజ్రాయెల్ తమ పైలెట్లకు ఆదేశాలు జారీ చేయాలని హెచ్చరించారు. కాల్పుల విరమణ కొనసాగుతోందని.. పరస్పర దాడుల్లో ఎవరికి గాయాలు కాలేదని తెలిపారు. అమెరికా దాడులతో ఇరాన్‌లో పూర్తిగా ధ్వంస మైన అణు కేంద్రాలను వారు ఎప్పటికీ పునర్మించుకోలేరని స్పష్టం చేశారు.అంతకు ముందు ఖతార్‌పై ఇరాన్ దాడులను నిశితంగా పరిశీలించిన ట్రంప్ సిట్యుయేషన్ రూమ్‌లో తన అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముగిసిందని, ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయంటూ ట్రంప్ 'ట్రూత్' వేదికగా పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్ పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయిమరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంట ల్లో ఇరాన్, ఇజ్రాయెల్ సీజ్‌ఫైర్ అమలు చేయనున్నాయి. 24 గంటల్లో దశల వారీగా కాల్పుల విరమణ అమల్లోకి రానుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. . దీంతో 12 రోజుల యు ద్ధానికి ముగింపు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉం టుంది.ఈ యుద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఖతార్‌లో అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా 'ఆపరేషన్ బషరత్ అల్ ఫతా' పేరుతో ప్రతీకార దాడులకు దిగనున్నట్టు ఇరాన్ ముందే హెచ్చరించినందుకు ధన్యవాదాలుమా స్థావరాలపై ఇరాన్ ప్రయోగించిన మిస్సైళ్లను పూర్తిగా తిప్పికొ ట్టాం.. ఒకటో రెండో అక్కడక్కడా పడ్డాయి.

## త్వరలో యూఎస్,ఈయూలతో వాణిజ్య ఒప్పందాలు ఖరారు

మొదటి పేజీ తరువాయి

బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరుకున్నాయని, గత సంవత్సరం కంటే ఇది 6 శాతం వృద్ధిని సాధించినట్టు వెల్లడించారు. ప్రపంచ ఎగుమతులు కేవలం 4 శాతం మాత్రమే పెరిగాయి, వాణిజ్య రంగంలో ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత ఎగుమతిదారులు వేగంగా, 6.3 శాతం వృద్ధిని సాధించడం విశేషమని అభిప్రాయ పడ్డారు. ఎగుమతిదారులకు హామీఇదే సమయంలో ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించిన నిర్మలా సీతారామన్.. వారందరికీ అన్ని రకాల మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎగుమతుల్లో కొత్త మార్కెట్లను కనుగొనడంపై దృష్టి పెట్టాలని వారిని కోరారు. ఇదే కార్యక్రమంలో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం. నాగరాజు మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థికవ్యవస్థ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ఫలితంగా ఏర్పడే ఎదురుగాలులతో ఇబ్బంది పడుతున్నప్పటికీ భారత వృద్ధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, దేశం ఒక ఆశాకిరణంగా కొనసాగుతోందని తెలిపారు. ఔషధాలు, రత్నాభరణాల రంగాల నుంచి ఎగుమతులు స్థిరంగా ఉన్నాయని, ఆర్థిక మంత్రిత్వ శాఖ విధానాలు, పథకాలు, ఆర్థిక సహాయం ద్వారా మద్దతును అందించడానికి కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు.

### శుభాంశు శుక్లా రోదసి యాత్రపై వీడిన సస్పెన్స్.. ముహూర్తం ఫిక్స్

మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం 12.01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, ఆక్సియమ్ మిషన్ 4 కు నాల్గవ ప్రైవేట్ వ్యోమగామి మిషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకు న్నాయి. ఈ మిషన్ ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని లాంచ్ కాంప్లెక్స్ 39 నుండి బయలుదేరు తుంది. కంపెనీ ఫాల్కన్ 9 రాకెట్‌పై ప్రయోగించిన తర్వాత సిబ్బంది కొత్త స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో కక్ష్యలో ఉన్న ప్రయోగశాలకు వెళతారు. లక్ష్యంగా చేసుకున్న డాకింగ్ సమయం జూన్ 26 గురువారం సాయంత్రం 4.30 (భారత కాలమానం ప్రకారం).మొదటి ప్రయోగ తేదీని మే 29, 2025గా ప్రకటించినప్పటి నుండి అనేక జాప్యాలు జరిగాయి. మొదట్లో ఫ్లోరిడా వాతావరణానికి సాధారణమైన ప్రతికూల వాతావరణ సమస్యల కారణంగా వాయిదాలు జరిగాయి. తరువాత స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ మొదటి దశలో సాంకేతిక లోపాలను గుర్తించినట్లు ప్రకటించింది. ఇందులో థ్రస్టర్, ఆక్సిడైజర్ లీక్ సమస్యలు ఉన్నాయి. లిక్విడ్ ఆక్సిజన్ లీక్ అయినట్లు తేలింది. ప్రారంభంలో స్పేస్‌ఎక్స్ 'బ్యాండ్ ఎయిడ్' రకం ఫిక్స్ చేసి 24 గంటల్లో ప్రయోగించాలనుకుంది. ఆ సమయంలో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ నేతృత్వంలోని భారత బృందం పూర్తి మరమ్మత్తు, ధ్రువీకరణను కోరుకుంది. ఇస్రో 'ఒత్తిడి' మేరకు కెన్నెడీ అంతరిక్ష కేంద్రంలో ఉన్న 13 మంది సభ్యుల భారత బృందం సంతృప్తి చెందేలా స్పేస్‌ఎక్స్ మరమ్మతులు చేసింది. కానీ కష్టాలు ముగియలేదు, ఆ తర్వాత శుభాన్షు శుక్లా గమ్యస్థానమైన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో సాంకేతిక లోపాలు ఉన్నాయి. 'ఒత్తిడి సంతకం' ఉందని నాసా తెలిపింది, అంటే రష్యన్ మాడ్యూల్‌పై స్టేషన్ కూడా లీక్ అవుతోంది. నిర్వహిస్తున్న ఆక్సియం-4 మిషన్, ఒక వాణిజ్య వెంచర్, భారతదేశం ఒక భారతీయ వ్యోమగామి కోసం రూ.550 కోట్లకు సీటు కొనుగోలు చేసింది. యాదృచ్ఛికంగా ఇది స్పేస్‌ఎక్స్ తయారు చేసిన డ్రాగన్ అనే హైటెక్ స్పేస్ బస్సులో భారతదేశం కొనుగోలు చేసిన అత్యంత ఖరీదైన 'ఉబర్ టైప్ రైడ్ షేరింగ్' సీట్లలో ఒకటి. యాదృచ్ఛికంగా శుభాన్షు శుక్లా ఒక కొత్త డ్రాగన్ క్యాప్సూల్‌పై ప్రయాణిస్తారు. దీనిని నలుగురు సిబ్బందికి పేరు పెట్టనున్నారు. మిషన్ ఆకాష్ గంగా అని కూడా పిలువబడే ఆక్సియం-4 మిషన్, నలుగురు సభ్యుల అంతర్జాతీయ సిబ్బందిని స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకలో ఫాల్కన్-9 రాకెట్‌పై అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (%×ూూ%)కు తీసుకువెళు తుంది.ఈ బృందంలో మిషన్ కమాండర్‌గా యునైటెడ్ స్టేట్స్ నుండి డాక్టర్ పెగ్గీ విట్సన్, పోలాండ్ నుండి స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, హంగేరీ నుండి టిబోర్ కాపు ఉన్నారు. ఇద్దరూ మిషన్ నిపుణులుగా పనిచేస్తున్నారు.

## ఆ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం లేఖ -

-హైదరాబాద్: మహారాష్ట్ర ఎన్నికల రిగ్గింగ్ కథనంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం (ఈసీ ) మంగళవారం లేఖ రాసింది. పార్లమెంట్ ఆమోదించిన చట్టం, నిబంధనల ప్రకారం అన్ని ఎన్నికలు జరుగుతాయని ఈసీ పేర్కొంది. రాజకీయ పార్టీలు నియమించిన బూత్‌స్థాయి ఏజెంట్లతో సహా మొత్తం ఎన్నికల కసరత్తులో వేలాది మంది సిబ్బంది పాల్గొంటారని కూడా స్పష్టం చేసింది.2024 మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జూన్ 12న ఒక ప్రముఖ దినపత్రిక కథనంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ కథనానికి ప్రతిస్పందనగా.. ఈసీ మంగళవారం అధికారికంగా ఇ-మెయిల్ పంపింది. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మొత్తం ఎన్నికల ప్రక్రియ వికేంద్రీకృత పద్ధతిలో జరుగుతుందని, 1,00,186మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఒ), 288 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్‌ఒ), 139 మంది జనరల్ అబ్జర్వర్లు, 41మంది పోలీస్ అబ్జర్వర్లు, 71మంది వ్యయ పరిశీలకులు, ఈసీ నియమించిన 288 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఒఎస్) పాల్గన్నారని పేర్కొంది.మహారాష్ట్ర వ్యాప్తంగా 1,08,026మంది బూత్ స్థాయి ఏజెంట్లను (బిఎల్‌ఎ) జాతీయ, రాష్ట్ర రాజకీయపార్టీలు నియమిస్తాయి. వారిలో కాంగ్రెస్ నియమించిన 28,421మంది బూత్ స్థాయి ఏజెంట్లు కూడా ఉన్నారని తెలిపింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమస్యలపై కాంగ్రెస్ అభ్యర్థులు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో ఇప్పటికే లేవనెత్తివుంటారని భావిస్తున్నామని పేర్కొంది. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మీరు మాకు లేఖ రాయవచ్చని, అన్ని సమస్యలను చర్చించేందుకు పరస్పరం అనుకూలమైన తేదీ మరియు సమయంలో వ్యక్తిగతంగా కలవడానికి కమిషన్ కూడా సిద్ధంగా ఉంటుందని ఇసి పేర్కొంది.

# భూత్పూర్ "మీ సేవా" కేంద్రంగా గూడుపుఠాణి..!

**"చిలకమర్రి" భూ అక్రమాలలో వెలుగు చూసిన నిజం**

**అక్రమాలకు దూరంగా మీసేవ సెంటర్ ను ఎంచుకున్న నిందితులు**

షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన ఇద్దరు పట్టేదారుల భూమిని జిపిఏ ద్వారా ఇతరులకు రిజిస్ట్రేషన్ అయిన అక్రమ వ్యవహారంలో మీసేవ కేంద్రం నిర్వాహకులు హస్తవాటం ప్రదర్శించినట్టు తెలిపారు. దాదాపు ఏడు కోట్ల రూపాయల విలువైన భూములకు సంబంధించి జిపిఏ ద్వారా రైతులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ జరిగిన వ్యవహారంలో వాస్తవాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఓటిపి నెంబర్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని తదితర పత్రాల ద్వారా ధరణిలో భూములను తమ పేరుకు బదలైపు చేసుకున్న వ్యవహారంలో మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ మీసేవ కేంద్రంగా ఈ స్లాట్ బుక్ చేసినట్లు ఈతతంగంలో వెలుగుచూస్తుంది. భూత్పూర్ మీసేవ కేంద్రం కు సంబంధించి సదరు రిజిస్ట్రేషన్లలో ధరణిలో జిపిఏ చేయడానికి కొత్తపల్లి సుభాన్ రెడ్డి పేరిట రైతు కొత్తపల్లి వినోద ఓటీపీని వాడుకున్నారు. భూత్పూర్ లోని టిఎస్ బిఆర్ఎఫ్ఎంబి 085 మీ సేవ కేంద్రం ద్వారా 2024 సంవత్సరంలో ఆగస్ట్ 6న రాత్రి ఏడు గంటల 40 నిమిషాలకు ఈకేవైసి చేయించినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. దీనికి సంబంధించి మీ సేవ కేంద్రం యజమాని ప్రవీణ్ కుమార్ పేరిట ఉన్నట్లు సదురు పట్టణంలో పేర్కొనబడింది. ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన అర్కిత పూర్వక ఫిర్యాదులో మీ సేవ కేంద్రం యజమాని ఆపరేటర్లను బాధ్యులుగా చేస్తూ ఫిర్యాదు చేసిన విషయం విధితమే. తాజాగా ఈకేవైసీ జరిగిన విధానంలో భూత్పూర్ మీసేవ కేంద్రం వివరాలు వెలుగు చూడడం గమనర్హం. మొత్తం ఈ అక్రమాలలో చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి స్థానికంగా మీసేవ కేంద్రాలను వాడుకోకుండా భూత్పూర్ వద్ద ఈ అక్రమాలకు తెర లేపినట్లు అవగతం అవుతుంది

## మియాపూర్ లో స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి.






తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి

స్కూల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీహెచ్ఈఎల్ ఎల్ఐజీ కాలనీ లో పారిపెల్లి పవన్ కుమార్(43), భార్య సంధ్యారాణి, ఇద్దరు కూతుర్లతో కలిసి నివాసం ఉంటున్నారు. పని నిమిత్తం పవన్ కుమార్ కొండాపూర్ నుండి మియాపూర్ కు హోండా యూనికాన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు ఈ క్రమంలో హఫీజ్పేట్ ఫ్లైఓవర్ వద్ద చిరెక్ స్కూల్ బస్సు నం టీ యస్ 07 యూ హెచ్ 4907 వెనుక నుండి వేగంగా వచ్చి బైక్ ను ఢీకొన్నది.దీంతో తీవ్రగాయాలైన పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదం జరిగిన వెంటనేబస్ డ్రైవర్ బస్సుతో సహా అక్కడి నుండి పారిపోయాడు .ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ప్రమాదానికి కారణమైన చిరెక్ స్కూల్ యాజమాన్యం తో పాటు బస్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మియాపూర్ పోలీసులు

## షాద్ నగర్ ముదిరాజ్ దస్తావేజు లేఖరుల నేతలకు సన్మానం



షాద్ నగర్: షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇటీవలి దస్తావేజులేఖరులు ఇరువురు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గడ్డమీద శ్రీహరి ముదిరాజ్, షాన మోని రవికుమార్ ముదిరాజ్, షాద్నగర్ లో దేవి గ్రాండ్ మీటింగ్ హాల్లో షాద్ నగర్ ముదిరాజ్ సంఘ తరపున శాలువా పూలమాలతో స్వీట్స్ తో వీరిని అభినందించారు, ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగా వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య ముదిరాజ్, అందే పైలయ్య ముదిరాజ్ తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ మరియు కోశాధికారి కొండే యాదయ్య ముదిరాజ్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీద రమేష్ ముదిరాజ్, గౌరవ సభ్యులు పిట్టల అంజయ్య ముదిరాజ్, టౌన్ మున్సిపల్ కార్యనిర్వాహకులు గుడాల గిరిబాబు ముదిరాజ్, చల్ల భరత్ మరియు సభ్యులు మెరుసు రాజు ముదిరాజ్ శివకుమార్ విజయ్ కుమార్ కే విజయ్ కుమార్ ముదిరాజ్ సోషల్ మీడియా ఎంఎంకె మల్లేష్ ,రాకల శ్రీనివాస్ అనిల్ కుమార్, కార్తీక్ వర్మ, కావలి మల్లేష్ దస్తావేజులేఖరి ఎన్నికైన వీరిని సంఘం తరపున ఘనంగా సన్మానించారు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయంగా అన్ని రంగాలలో సమాజానికి యువత ఆదర్శంగా ముందుకు వెళ్లాలని అన్నారు వీరిని షాద్నగర్ ముదిరాజ్ సంఘం తరపున, అభినందనలు తెలియజేశారు

## ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**మౌనంగా పరిగెత్తడం,సంఘీభావంగా గుర్తుచేసుకోవడం,ప్రతి అడుగు ధైర్యవంతులకు నివాళి**




తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి

తన 50వ పుట్టినరోజున ఆపరేషన్ సిందూర్,పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా వారికి సంఘీభావంగ తెలిపిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ గారు.ఈరోజు బొటానికల్ గార్డెన్ నందు శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ లో పాల్గొని నివాళులు అర్పించారు వి జగదీశ్వర్ గౌడ్ గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో,ఈ సంవత్సరం నా పుట్టినరోజును సాదాసీదాగా జరుపుకుంటున్నాను అని అన్నారు..ఇది ఉత్సవంగా కాదు %-% మౌనాన్వితమైన ఆవిష్కరణగా,ఇటీవల జరిగిన విషాద సంఘటనల్లో ప్రభావితులైన వారికి గౌరవంగా,ఆపరేషన్ సిందూర్,పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా పరుగెత్తడం గొప్పగా ఉందని అన్నారు.మీరు 5%ఖ% పరుగు లేదా నడకలో పాల్గొనడం,విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం,ప్రజలకు సహాయం చేయడం ద్వారా మీరు నా కోసం చేసే గొప్ప మద్దతు అవుతుందని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు,నాయకులు,శ్రేయోభిలాషులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు



## జగదీశ్వర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**ప్రజలకు సహాయం చేయండి అని పిలుపు ఇచ్చినా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్..**



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ 50వ పుట్టిన రోజును పురస్కరించుకుని వారు ఇచ్చిన పిలుపు మేరకు హాఫీజ్ పెట్/మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్/ఇజత నగర్ వికర్ సెక్షన్,ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 1000మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణి చేశారు శ్రీ కృష్ణ యూత్ నాయకులు వివేక్ గౌడ్,అభిషేక్ గౌడ్,రోహిత్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో,ఈ సంవత్సరం పుట్టినరోజును సాదాసీదాగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారని,ఆపరేషన్ సిందూర్,పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళీలు అర్పించి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని జగదీశ్వర్ గౌడ్ గారి పిలుపుమేరకు విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిని చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,కృష్ణ గౌడ్,గంగాల గణేష్ యాదవ్,శ్యామ్,కృష్ణ నాయక్,బ్రహ్మయ్య యాదవ్,కేశవ ,కృష్ణ ముదిరాజ్,సుధాకర్ ముదిరాజ్, సుదర్శన్,లక్ష్మణ్,హేమంత్,బాబు,సంజు సాగర్,ముజీబ్,వెంకట్ రెడ్డి,కుమర్, వినోద్,ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**తెలుగు వెలుగు ప్రతినిధి**

శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని. నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాన దాతలను అభినందించారు శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్,నాయకులు రోహిత్ గౌడ్,వివేక్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారని,ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో నాయకులు మిరియలా రాఘవరావు,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బాలరాజ్ ముదిరాజ్,నల్లగండ్ల ప్రధాన కార్యాలయం అధ్యక్షులు భీమను ఆదిత్య ముదిరాజ్,నాయకులు మల్లికార్జున్ యాదవ్,బాలకృష్ణ,యాదగిరి,సతీష్,భాస్కర్,జయసాయి,రాజు,శివా నంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటానికి పాలతో అభిషేకం



సదాశివపేట జూన్ 24 భారతీయ వెలుగు

మండలం మద్దికుంట గ్రామంరాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మద్దికుంట గ్రామంలో రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటానికి పాలతో అభిషేకం చేసినారు అనంతరం మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కి, సోనియాగాంధీ గాంధీ గారికి, రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రి వర్గానికి అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు..గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించాము. 16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించాం. ఈరోజుకి.100 శాతం వ్యవసాయ భూములను భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా ఈరోజు అన్ని మండల కేంద్రాలలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టారు ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి. మండలాధ్యక్షులు సిద్ధన్న. టౌన్ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ. పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ గుండు రవి. పృథ్వీరాజ్. సజ్జి భాయ్. అయూబ్ భాష. తదితరులు పాల్గొన్నారు

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రైతు సంబరాల్లో భాగంగా వెలి జర్ల రైతు వేదిక మీద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మ్మెల్యే విర్లపల్లి శంకర్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. రైతు భరోసా తో రైతుల్లో ఆనందం వ్యక్తం మవుతుందనీ పేర్కొన్నారు, రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల అభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు.రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశా రు అని శ్రీకాంత్ రెడ్డి వివరించారఇప్పటి వరకు మొత్తం ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట పదకొండు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశారు అని తెలిపారతెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతుంది అని అన్నారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేన్నట్లుగా కేవలం 9 రోజుల్లోనే.. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం రైతులకు అందించింది అని చెప్పారురైతు భరోసాను ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండువేలు జోడించి.. రూ. 12 వేలు ఇవ్వడం జరిగింది. కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది అని అన్నారు వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది. రైతు భరోసా వేయడం మొదలు పెట్టి కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేయడం జరిగింది. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారని అన్నారు.ఈ నెల 16న మొదలు పెట్టి 24 తారుఖున పూర్తి చేయడం జరుగుతోంది అని అన్నారు షాద్ నగర్ నియోజక వర్గం లో 23 733 మంది కి 179 కోట్ల 23 లక్ష లు ఋణమపి అయ్యింది అని తెలిపారు. అలాగే రైతు భీమా 254 మంది దరఖాస్తు చేసుకోగా 226 మందికి 11 కోట్ల 30 లక్షలు లబ్ధి పొందారు అని తెలిపారు 28 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి షాద్ నగర్ నియోజక వర్గం లో 78 కోట్ల 42 లక్షల 22 వేల 1931 రూపాయలు 69 వేల 687 మంది రైతులకు రైతు భరోసా వచ్చింది అని వ్యవసాయ సహాయ సంచాలకులు నిషంత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నిషంత్ కుమార్, ఉద్యవన శాఖ అధికారి హిమ బిందు, వ్యవసాయ విస్తరణ అధికారి గోవర్ధన్,షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు వాడ్యాల శ్రీనివాస్ రెడ్డి,ఈరమోని రాజు జాంగారి రవి, జాంగారి జంగయ్య, దేవగిరి కృష్ణ,అనిమి చిన్న శివ రాజ్ గౌడ్,మట్ట వెంకటేష్ గౌడ్,ఎర్ర పెంటయ్య, హరి చందర్ నాయక్ ,కావాలి యాదయ్య, దొడ్డి రామదాసు,అన్వర్, దామర్ల పల్లి యాదయ్య, దిర్శనమ్ వెంకటేష్, దాస్య నాయక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్, లింగారెడ్డి గూడ సురేష్ గౌడ్, దేవగిరి రాజు, కొండన్న గూడ కాంగ్రెస్ పార్టీ నేతలు యాదయ్య గౌడ్, వెంకట్ రెడ్డి,నాగి సాయిలు, మహిపాల్ రెడ్డి,మల్లేష్ యాదవ్, రవీందర్ నాయక్,చాకలి కృష్ణ, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, భూపాల్ రెడ్డి,నాగుల పల్లి నేతలు బోరయ్య, స్వామి, యువ నాయకుడు దాసరి శివ, మహిళలు, రైతులు పాల్గొన్నారు

**ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి**

**వెలిజర్ల రైతు వేదిక వద్ద సీఎం, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**



## కుమ్మరుల భోనాలు
# చూతము రారండి

### కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల



షాద్ నగర్: తెలుగు వెలుగు ప్రతినిధి

సికింద్రాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ లో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి గుడి తొలి బోనాల జాతరను ఈ సంవత్సరము కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు కుమ్మర సంఘం షాద్ నగర్ శాఖ తెలిపింది. ఇందులో భాగంగా ఈ నెల 26 వ తేదీ గురువారం వేలాది మంది కుమ్మరుల ఆధ్వర్యంలో 501 బోనాలతో జాతరను నిర్వహించవలెనని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. షాద్ నగర్ నియోజకవర్గం నుండి ప్రతి ఒక్క కుమ్మర కులస్తులు మన డివిజన్ అధ్యక్షులు నడికూడ శ్రీశైలం మరియు ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు 26 ఉదయం 9 గంటలకు షాద్ నగర్ నుండి బయల్దేరి బోనాల ఉత్స వాలు ఘనంగా జరిపించాలని విజ్ఞప్తి చేస్తూ పోస్టర్ విడుదల చేశా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నడికూడ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్, పెంజర్ల రమేష్, వైన్స్ అంజయ్య, సాయిలు, యాదయ్య, శేఖర్, దూసకల్ రమేష్, రాపోల్ వెంకటేష్, జంగయ్య, వెల్డింగ్ రాజు, వెంకటేష్, మేకగూడ వెంకటేష్ , టైలర్ శ్రీను, కృష్ణ, ఆటో శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# శక్తితో నిలుద్దాం.. యుక్తితో గెలుద్దాం..

### బీసీ సేన మండల అధ్యక్షురాలు జక్కుల జలజ



షాద్ నగర్ తెలుగు వెలుగు ప్రతినిధి

రాసుమల్లెగూడ గ్రామంలో బీసీ సేన మహిళా కమిటీ ఏర్పాటు..ఐక్యతతో ముందుకు సాగుదాం.. అధునాతన శక్తిగా ఎదుగుదాం.. యుక్తితో సామాజిక ,రాజకీయ రంగాలలో విజయాన్ని సాధిద్దాం.. అంటూ బీసీ సేన ఫరూక్ నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ పిలుపునిచ్చారు. మండలంలోని రాసుమల్లెగూడ గ్రామంలో మండల మహిళా కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాలలో తిరుగుతూ మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలను చైతన్యవంతం చేయడమే ఈ కార్యక్రమ లక్షమని ఆమె అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ బీసీ మహిళలు ఇంకా వెనుకబాటుతనంలోనే ఉన్నారని, వారు చైతన్యంతో ముందుకు వచ్చి అన్ని రంగాలలో దూసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా నాయకుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింలు, చౌదరిగుడా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, గ్రామ మహిళలు, పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు హరీశ్ రావు సవాల్..

**తెలంగాణ ప్రభుత్వ రైతు భరోసా సంబరాలపై హరీశ్ రావు తీవ్ర విమర్శ**

**రైతులకు కష్టాలు మిగిల్చి ఉత్సవాలు చేసుకుంటున్నారని మండిపాటు**

**గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు ఇచ్చిందని గుర్తు చేసిన హరీశ్**

**రూ.80 వేల కోట్లు పంపిణీ చేసినా ఏనాడూ సంబరాలు చేసుకోలేదని వెల్లడి**

**గోదావరి-బనకచర్ల అంశంపై ప్రభుత్వ పెద్దలకు అవగాహన లేదని ఎద్దేవా**




హైదరాబాద్,తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'రైతు భరోసా' విజయోత్సవ సభల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ సంబరాలు నిర్వహించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి నైతిక అర్హత లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల కోసం ఏం చేసిందని ఈ ఉత్సవాలు జరుపుకుంటుందో చెప్పాలని ప్రశ్నించారుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రైతులకు అందించిన తోడ్పాటును హరీశ్ రావు గుర్తుచేశారు. "మేము అధికారంలో ఉన్నప్పుడు 11 దఫాలుగా రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.80 వేల కోట్లు జమ చేశాం. కానీ, ఏనాడూ ఇలాంటి ఉత్సవాలు, సంబరాలు నిర్వహించుకోలేదు" అని ఆయన తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని నిజాయతీగా అందించాలనే లక్ష్యంతోనే ఆ కార్యక్రమాన్ని అమలు చేశామని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక ఇబ్బందుల సమయంలో కూడా, ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాల్లో కోత విధించినప్పటికీ, రైతులకు రైతుబంధు నిధుల జమ మాత్రం ఆపలేదని ఆయన నొక్కి చెప్పారుకేసీఆర్ సారథ్యంలో తాము ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని హరీశ్ రావు అన్నారు. "నేడు దేశంలోని కొన్ని రాష్ట్రాలు రైతుబంధు తరహా పథకాలను అమలు చేస్తున్నాయంటే, దానికి కారణం కేసీఆర్ ముందుచూపే" అని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదే సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తావిస్తున్న గోదావరి-బనకచర్ల ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కనీస అవగాహన కూడా లేదని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గానీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ వస్తే తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లుతుందో వివరించడానికి తాను సిద్ధమని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే "నల్లమిల్లి"ని మర్యాదపూర్వకంగా కలిసిన చింతపల్లి

అనపర్తి మండలం, తెలుగు - వెలుగు,సత్తి వెంకటరెడ్డి



అనపర్తి: ఇటీవల మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన చిన ద్వారపూడికి చెందిన చింతపల్లి రామకృష్ణ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ పూలమాల, శాలువతో సత్కరించారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన చింతపల్లికి ఎమ్మెల్యే నల్లమిల్లి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య నిర్మూలన అవగాహన

సదాశివపేట జూన్ 24 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

సదాశివపేట పోలీస్ సదాశివపేట వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా సందర్భంగా ఆత్మకూరు గ్రామంలో






హై స్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విద్యార్థ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు గ్రామ యువత పాల్గొనగా తహసిల్దార్ సదాశివపేట ముఖ్య అతిథిగా పాల్గొనగా సుమారు 50 పళ్ళ మొక్కలు నాటడమే కాకుండా మాదక ద్రవ్యాలు వాడడం వలన జరిగే దుష్పరిమాణాలు గురించి వివరించడం జరిగింది ఇన్స్పెక్టర్ సదాశివపేట

# పాపిరెడ్డిగూడలో లైబ్రరీ భవనం స్లాబ్ పనులకు శ్రీకారం

షాద్ నగర్,తెలుగు వెలుగు ప్రతినిధి



పాపిరెడ్డిగూడ గ్రామంలో నిర్మించబడుతున్న గ్రామ లైబ్రరీ భవనానికి సంబంధించి స్లాబ్ వేసే పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల్ శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్లాబ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మాజీ ప్రతినిధులు, కార్మికులు తదితరులు హాజరయ్యారు. లైబ్రరీ భవనం పూర్తయ్యిన తరువాత గ్రామంలోని విద్యార్థులకు మరియు పాఠకులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారులైబ్రరీ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే ఇది ప్రజల వినియోగానికి అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యకురాలు రాణి, శ్రవణ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శంకరయ్య, కుమ్మరి శ్రీను, బాలరాజు, ప్రైమరీ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## ప్రత్యేక కార్యక్రమాలతో
# విస్తృతంగా వాసవి క్లబ్ సేవలు



షాద్ నగర్: తెలుగు వెలుగు ప్రతినిధి

వాసవి క్లబ్ షాద్ నగర్ అధ్యక్షులు కల్వమాణిక్యం, వాసవి క్లబ్ వనిత షాద్నగర్ అధ్యక్షురాలు కలువ మధుప్రియ ఆధ్వర్యంలో మంగళవారం డాన్ టు డెస్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను ఈ చేపట్టడం జరుగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బెజగం రాజేశ్వరరావు, పరిశీల కురాలిగా క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ వినయ సంతోషి, రీజియన్ చైర్మన్ అర్థం లక్ష్మీనారాయణ విచ్చేశారు.ఈ సందర్భంగా జానంపేట శివారులోని వ్యవసాయ పొలంలో రైతులను ఆయా క్లబ్ ల ద్వారా సన్మానించారు. పట్టణంలోని వీటి కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న ప్రత్యేక అవసరాలు పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని ఎం యు మనోహర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం వీటి కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ మనోహర్ తో కలిసి క్లబ్ సభ్యులు విద్యార్థులకు నోటు బుక్కులను పంపిణీ చేశారు.శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశ రక్షణకు సేవలందించిన విశ్రాంత సైనిక ఉద్యోగులను శాలువా జ్ఞాపకం క్లబ్ సభ్యులు అతిథులు సన్మానించారు. అలాగే చెప్పులు కుట్టుకుని జీవనోపాధి సాగిస్తున్న వారికి అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి అవసరమైన 2000 లీటర్ల వాటర్ ట్యాంకును బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బెజుగం రాజేశ్వరరావు మాట్లాడారు. వాసవి క్ల బ్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి దీనులకు ,సమాజ అభివృద్ధికి కృషి చేస్తుందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా కోట్లాది రూపాయలను క్లబ్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాల కోసం వినియోగిస్తుందని వివరించారు. వాసవి క్లబ్ షాద్ నగర్ వాసవి క్లబ్ వనిత షాద్నగర్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని వివరించారు. లసేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లబ్ల కార్యదర్శి కొవ్వూరు నవీన్ కుమార్, పిన్నం స్రవంతి కోశాధికారులు గుబ్బ సురేష్ కుమార్, పాపిశెట్టి స్వప్న జోన్ చైర్మన్లు గుడిపల్లి వెంకటరమణ కొండా రమ, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ దొంతు పాండురంగయ్య , సూరిశెట్టి నరసింహగుప్త, డిస్టిక్ ఆఫీసర్లు వాడకట్టు విజయకుమార్, ఎల్కుర్తి శ్రీనివాస్, బాల రాజేష్, గార్లబడి నవీన్ కుమార్, గుంత సత్యనారాయణ, పెద్ది రామ్మోహన్ , తాటి విజయ్, బండారి ఆనంద్, దండు రామ్మోహన్, దండు శ్రీనివాసులు, రవికుమార్, ప్రకాష్, కరుణాకర్, గుడిపల్లి త్రినాథ్ కుమార్ , రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలోనే రికార్డు..!

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్**

**చించోడ్ రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ చితపటాలకు పాలాభిషేకం**

**రైతు భరోసాతో షాద్ నగర్ నియోజకవర్గంలో గ్రామాల్లో పండుగ వాతావరణం**


**వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా**



షాద్ నగర్: ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామంలో రైతు వేదిక వద్ద జరిగిన రైతు సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ఆలకించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ పార్థసారథి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, మహబూబ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లుగానే 9 రోజుల్లో రెతుభరోసా నగదు బదిలీ పూర్తిచేశామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండువేలు జోడించి.. రూ. 12 వేలు ఇవ్వడం జరిగిందనీ 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోందని అన్నారు. వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో 23,733 మందికి 179 కోట్ల 23 లక్షలు ఋణమఫీ అయ్యిందని తెలిపారు. అలాగే రైతు భీమా 254 మంది దరఖాస్తు చేసుకోగా 226 మందికి 11 కోట్ల 30 లక్షలు లబ్ధి పొందారని తెలిపారు. 28 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయనీ షాద్ నగర్ నియోజక వర్గంలో 78 కోట్ల 42 లక్షల 22 వేల 1931 రూపాయలు 69 వేల 687 మంది రైతులకు రైతు భరోసా వచ్చిందనీ ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చించోడు కాంగ్రెస్ నాయకులు బాబా తదితరులు పాల్గొన్నా

## పాలమూరు ఎంపీగా
# అభివృద్ధి పథంలో డీకే అరుణమ్మ

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ



షాద్ నగర్,తెలుగు వెలుగు ప్రతినిధి

పాలమూరు ఎంపీగా సంవత్సరంకాలం పూర్తిచేసుకుని 562 కోట్లతో పార్లమెంటును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సందర్భంగా పాలమూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ డీకే అరుణమ్మని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్యతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, గిరిజన మోర్చా నాయకులు వినోద్ నాయక్.

# కదా స్క్రీన్ ప్లే డైరెక్షన్ కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి....!?

### నకిలీ రికార్డులు సృష్టించే ధైర్యం ఎక్కడిది..?
### చిలకమర్రి భూ దందాలో ఎవరి పాత్ర ఎంత..?
### బంధుత్వాల చుట్టూ తిరుగుతున్న భూభాగోతం..
### మీసేవ ద్వారా ఓటీపీలతో బురిడి కొట్టించిన కేడీ
### అయోమయంలో ఫరూక్ నగర్ మండల రెవెన్యూ అధికారులు


షాద్ నగర్: పిల్లి పాలు తాగుతుంటే తనను ఎవరు చూడటంలేదనే భ్రమలో ఉంటుందనేది నానుడి... అదే తరహాలో తాను చేస్తున్న తప్పు పని తెలివిగా చేయడం ద్వారా ఎవరికి ఎక్కడా బయటపడదని భావిస్తుంటారు కొందరు. కానీ చేసిన తప్పు ఎప్పుడో ఒకసారి కచ్చితంగా బయటపడక మానదు. ఇదే తరహాలో ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా గ్రామంలో అతి తెలివి ప్రదర్శించి ఇతరుల భూములను కాజేసిన వ్యక్తుల బాగోతాలను బయటికి వచ్చేలా చేసింది. భారతీయ జనతా పార్టీలో నాయకుడుగా చలామని అవుతున్న చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి (ఫరూక్ నగర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు) భూభాగోతం మొత్తం వారి బంధుత్వాల చుట్టే తిరుగుతుండడం గమనర్హం. సొంత మరదలి భూమిపై కన్నేసిన మధుసూదన్ రెడ్డి, ఆయన తండ్రి శుభాన్ రెడ్డి అదేవిధంగా తనకు సమీప బంధువైన చిలకమర్రికి చెందిన కొత్తపల్లి నరసింహారెడ్డికి సంబంధించిన మరో భూమిని కూడా చాకచక్యంగా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించడంలో కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి కీలకపాత్ర పోషించాడు. ఈ అక్రమ దొంగ రిజిస్ట్రేషన్ల తతంగంలో ఫరూక్ నగర్ మండల రెవెన్యూ అధికారులను కూడా ఈయన గారు బోల్తా కొట్టించేశారు. అధికారులకు సిబ్బందికి కూడా అనుమానం రాకుండా వ్యవహారాన్ని చాలా సాఫీగా సాగించేశాడు. మీసేవ ద్వారా ఓటీపీలతో బురిడీ కొట్టించు మరి తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లను కానిచ్చేసాడు. ఈ మొత్తం ఘటనలో ఆయా భూముల విలువకు సంబంధించి బహిరంగ మార్కెట్లో ఇంత లేదన్న ఏడు కోట్లకు పైమాటే.

**వామ్మో మామూలుగా లేదుగా..?**

అసలు ఏం జరిగిందో ఈ కథనంలోకి వెళితే సంచలన విషయాలు వెలుగు చూస్తాయి.. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన మహిళ రైతు కొత్తపల్లి వినోద భర్త శ్రీనివాస్ రెడ్డి చనిపోయాడు. అయితే విరాసత్ ప్రకారం ఆమెకు చిలకమర్రి గ్రామ శివారులో చెల్క భూమి సర్వేనెంబర్ 74/ఆ1/2//1లో ఇరవై ఒకటిన్నర గుంటల భూమి, అదేవిధంగా సర్వే నెంబర్ 68/ఆ/1/2/1 లో 1ఎకరా 32 గుంటలు,




59/ఇ/2/1 లో 15 గుంటలు, ఇలా మొత్తం రెండు ఎకరాల 28.5 గుంటల భూమి కొత్తపల్లి వినోద పేరిట 2022లో విరాసద్ జరిగింది. ఇదే భూమికి సంబంధించి కొత్తపల్లి వినోద మామ అయిన సుభాన్ రెడ్డి, అతని మరో కుమారుడు మధుసూదన్ రెడ్డిలు కలిసి ధరణిలోని లొసుగులను ఆసరాగా చేసుకుని పట్టణంలోని ఒక మీసేవ సెంటర్ యజమాని ఆపరేటర్ తో కుమ్మక్కై జిపిఏ డాక్యుమెంట్ ను సృష్టించారు. కొత్తపల్లి వినోద ఫోన్ ద్వారా ఓటిపిని సంపాదించి ఈ అక్రమాలకు పాల్పడ్డారు. అయితే ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడంతో చిలకమర్రి గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ కు కొత్తపల్లి వినోద కలిసి తన భూమికి సంబంధించిన విషయంలో వినతి పత్రం ఇవ్వడానికి వచ్చారు. అయితే ఈ భూమి జిపిఏ ద్వారా ఇతరులకు వెళ్లిందని చెప్పడంతో ఆమె తనకేమీ తెలియదని చెప్పడంతో ఈ బండారం బయటపడింది. ఆ తర్వాత వినోద రెవెన్యూ సదస్సులు ముగిసిన అనంతరం అధికారిని కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఓటిపిత తంగంతో జరిగిన డ్రామా వెలుగు చూసింది. ధరణి లొసుగుతో ఆరితేరిన కొత్తపల్లి సుభాన్ రెడ్డి అతని కుమారుడు కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి కలిసి చిలకమర్రి గ్రామానికి చెందిన మరో అమాయక రైతు కొత్తపల్లి నరసింహారెడ్డిని వారి కుట్రలో భాగంగా మరోసారి టార్గెట్ చేశారు. చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారెడ్డి కి చెందిన సర్వే నెంబర్ 56/ఇ/1, అదేవిధంగా 59/ఆ/అ/2, అలాగే 59 సర్వే నెంబర్లలో గల ఒక ఎకరా 29 గుంటల భూమికి సంబంధించి కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నరసింహారెడ్డి కి సంబంధించిన సతీమణి నవనీతను రంగంలోకి దించి మరో ఏజిపి డ్రామా మొదలుపెట్టారు. మీసేవ సెంటర్ లో మళ్లీ జీపీఏ డాక్యుమెంట్లు సృష్టించారు. ఎలాగంటే నరసింహారెడ్డి సతీమణి నవనీత కొంతకాలంగా సంసారంలో మనస్పర్ధలు రావడంతో



Government of Telangana
Revenue Department

From:
Sri.B.Parthasarathi, M.Sc, B.Ed.,
Farooqnagar Mandal,
Ranga Reddy District.

To,
Station House Officer,
Shadnagar Police Station,
Cyberabad.

Sir,

**Lr.No.B/1667/2025, Dated.23.06.2025**


**Sub**:-Registrations-Farooqnagar Mandal- Chilkamarri (Chelka)- Sy.No.74/AA1/2/1 to an extent of Ac.0-21.50, Sy.No.68/AA1/1/2/1 to an extent of Ac.1-32 gts, Sy.No.59/e/2/1 to an extent Of Ac.0-15 gts total admeasuring Ac.2-28.50 gts- registration Document executed in Bhu-Bharathi Portal vide registered Document No.301 of 2025, dated.30.01.2025, 508 of 2025, Dated.08.02.2025, 517 of 2025, dated.14.02.2025, 521 of 2025, Dated.14.02.2025 complaint received From Smt.Kothapally Vinoda And Sri.Kothapally Narsimha Reddy- Request to necessary action- Reg.

**Ref**:- Registered Document No.301 of 2025, dated.30.01.2025, 508 of 2025, Dated.08.02.2025, 517 of 2025, dated.14.02.2025, 521 of 2025, Dated.14.02.2025

***************

I invite your attention to the subject and reference cited, wherein one Sri.Kothapally Vinoda, W/o. Late.Kothapally Srinivas Reddy submitted that, Sri.Kothapally Subhan Reddy represented him as General Power of Attorney holder to Smt.Kothapally Vinoda, and executed registered sale deed document No.301 of 2025 for the land bearing Sy.No. 74/AA1/2/1 to an extent of Ac.0-21.50, Sy.No.68/AA1/1/2/1 to an extent of Ac.1-32 gts, Sy.No.59/e/2/1 to an extent of Ac.0-15 gts total admeasuring Ac.2-28.50 gts of Chilkamarri (Chelka) Village of Farooqnagar Mandal and one Sri.Kothapally Narsimha Reddy, S/o. Prathap Reddy was also made a complaint stating that, he is having agriculture land in Sy.No.56/E/1, 59/AAA/2, 59/AAA/1 to an extent of Ac.1-29 gts of Chilkamarry Village of Farooqnagar Mandal, whereas Smt.Kothapally Navanitha represented her as GPA Holder to Kothapally Narsimha Reddy and executed the registered sale deed document No.508 of 2025, Dated.08.02.2025 in favour of Sri.Devireddy Srikanth Reddy, S/o. Devireddy Anantha Reddy.

In this regard it is informed that, the land in Sy.No.74/AA1/2/1 to an extent of Ac.0-21.50, Sy.No.68/AA1/1/2/1 to an extent of Ac.1-32 gts, Sy.No.[illegible]/2/1 to an extent of Ac.0-15 gts total admeasuring Ac.2-28.50 gts of Chilkamarri (Chelka) Village of Farooqnagar Mandal is recorded in the name of Smt.Kothapally Vinoda, W/o. Late.Kothapally Srinivas Reddy, the subject land was granted succession in favour of her vide application No.2200791154, dated.[illegible]2023 with Khata No.[illegible] and Passbook No.T05060280673.



Government of Telangana
Revenue Department

Lr.No.B/1667/2025, Dated.23.06.2025

I invite your attention to the subject and reference cited ... Passbook No.T05060280673.

వేరేగా ఉంటున్నారు. దీనిని అదునుగా చేసుకొని మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నరసింహారెడ్డికి సంబంధించిన సిమ్ నెంబర్ ఆయన సతీమణి నవనీత వద్ద ఉండడంతో దాని ద్వారా ఓటీపీ పొంది మరో జిపిఏ డాక్యుమెంట్ ను సృష్టించారు. అక్కడితో ఆగకుండా సదరు భూమిని దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేరిట డాక్యుమెంట్ నెంబర్ 508/2025 ప్రకారం సేల్ డీడ్ చేశారు. ఇలా భూములు పట్టేదారులకు తెలవకుండానే కొత్తపల్లి సుభాన్ రెడ్డి, కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి, నవనీత, మీసేవ సెంటర్ యజమాని, అదేవిధంగా ఆపరేటర్ ఈ అక్రమాలకు పాల్పడినట్లు తేలింది.

**ఇలా భవిష్యత్తులోకి...**

పట్టేదారులకు తెలియకుండానే భూములు పట్టేసిన అక్రమార్కుల వైనంలో.. దయచేసి న్యాయం చేయండి అంటూ రైతులు వారి బంధువులు నిన్న సోమవారం ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి వద్దకు లబోదిబోమంటూ పరుగులు తీశారు. తమ ప్రమేయం లేకుండా తమ భూములు ఎలా రిజిస్ట్రేషన్ జరిగాయి? అని అధికారి పార్థసారధినీ నిలదీశారు. ఈ దెబ్బతో కంగుతిన్న అధికారులు సైతం ఎక్కడ పొరపాటు జరిగిందని దీనిపై తర్జనభజనలు పడ్డారు. వచ్చిన డాక్యుమెంట్లు, స్లాట్ బుకింగ్, అవన్నీ పరిశీలించి చివరకు మీసేవ సెంటర్ ద్వారా ఓటీపీలతో కొత్త డాక్యుమెంట్లు సృష్టించి స్లాట్ బుక్ చేశారని అర్థమైంది. వెంటనే ఆలస్యం చేయకుండా తహసిల్దార్ పార్థసారథి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న పట్టణ సిఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని మీడియా అడిగిన వివరణ జవాబు గా చెప్పారు. దీనికి సంబంధించి ధరణిలోని లోసుగు ద్వారా ఎలా డాక్యుమెంట్ సృష్టించబడ్డాయో వాటిపై జిల్లా కలెక్టర్, ఆర్డిఓ అదే విధంగా ఏసిపి అధికారికి దీని ప్రతులను పంపించినట్లు రెవెన్యూ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనల ద్వారా అధికారులు మాత్రం తమ ఫోన్లకు ఓటీపీలు వస్తే దయచేసి ఎవరికీ చెప్పవద్దని కోరుతున్నారు. ఓటీపీలు చెబితే నష్టం జరుగుతుందని ఎవరికి ఓటీపీలు కానీ ఫోన్లు కానీ ఇవ్వకూడదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇంకా ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగాయి అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ప్రమేయంపై కూడా లోతైన విచారణ జరుగుతున్నట్లు సమాచారం

---

### నటుడు మురళీమోహన్‌ను

## కలుసుకున్న ఖాదర్ గోరి



తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాదులో ప్రసాద్ ల్యాబ్ లో ప్రముఖ సినీ నటుడు వ్యాపారవేత మాజీ పార్లమెంట్ సభ్యులు మురళీమోహన్ 85వ పుట్టినరోజు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మురళీమోహన్ కు ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజా సేన జాతీయ అధ్యక్షులు, షాద్ నగర్ కు చెందిన ఎం.డి ఖాదర్ గోరి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, కృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

---

## నామినేటెడ్ పదవుల్లో జేఎన్టీయూ విద్యార్థి నాయకులకు అవకాశం కల్పించాలి...

### ముఖ్యమంత్రిని కోరిన విద్యార్థి సంఘాల నాయకులు...

తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

జేఎన్టీయూసీలో విద్యార్థిని విద్యార్థులకు ప్రాతినిధ్యం వహించే విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవుల లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థగా గుర్తింపు పొందిందనీ లక్షలాది విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంతో అనుబంధం కలిగి ఉండి, ప్రభుత్వ, ప్రైవేట్, ఐటీ రంగాల్లో ఉద్యోగాల ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రూపొందిస్తున్నారనీ అన్నారు. అయినప్పటికీ, ఈ విద్యార్థులను ప్రాతినిధ్యం వహించే జే ఎన్ టి యు హెచ్ విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం లభించకపోవడం ఆందోళనకరం. ఈ సమస్యను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి



చేస్తున్నామనీ తెలియజేశారు. జే ఎన్ టి యు హెచ్ లో రాష్ట్రంలో ఇంజనీరింగ్, టెక్నాలజీ, వృత్తిపరమైన కోర్సులను అందించే ప్రముఖ సంస్థ అని ఈ విశ్వవిద్యాలయంతో అనుబంధం కలిగిన లక్షలాది విద్యార్థులు తమ నైపుణ్యాలతో సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు, విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తూ వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఈ నేపథ్యంలో విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరుతున్నమన్నారు. ఈ చర్య విద్యార్థి సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాక, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేస్తుంద నీ చెప్పారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవికి విద్యార్థి నాయకుడైన కరుణాకర్ రెడ్డిని బలపరుస్తున్నట్లు విద్యార్థి సంఘాలు తెలియజేశాయి. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు డాక్టర్ శాడగొండ కరుణాకర్ రెడ్డి, జవ్వాజి దిలీప్, అంబటి తేజ, బోయపల్లి అశోక్ గౌడ్, ఎర్రవెల్లి జగన్, లకావత్ భానుప్రకాష్ నాయక్, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు రాహుల్ నాయక్, శివ కృష్ణ, దుర్గా ప్రసాద్, సాగర్ నాయక్, ఎన్ టి వి ఎస్ నాయకులు పవన్ కుమార్, రోషన్, జేపీసీ నాయకులు తేజ, శ్రవణ్ కుమార్, బంజార విద్యార్థి సంఘం నాయకులు శశి కుమార్, సురేష్, రవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

---

### ఆల్విన్ కాలనీలో రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందించండి..

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



.తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్ లో 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈస్ట్ సాయి నగర్ లోని రోడ్డు నెంబర్ 2 లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, విద్య సాగర్, కొండలరావు, అరవింద్ జగిర్ధార్, సాయి, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

---

## పేట మున్సిపల్ కమీషనర్‌గా బి నాగరాజు

తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

అశ్వారావుపేట మున్సిపల్ కమీషనర్‌గా బి నాగరాజు నియామకం కాబడ్డారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కాగా మున్సిపల్ కమీషనర్‌గా సుజాత ఇప్పటి వరకూ పనిచేశారు. కాగా బి నాగరాజు ప్రమోషన్‌పై అశ్వారావుపేట మున్సిపల్ కమీషనర్‌గా నియమాకం కాగా ఆయన విధుల్లో చేరారు. కాగా పులువురు ఆయనకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



---

### శ్యామ్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా

## అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం..



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

దేశభక్తుడైన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ జూన్ 23 నుండి జన్మదినం జూలై 6 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల పరంపరలో భాగంగా మంగళవారం అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కూకట్ పల్లీ నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మహిళలకు తులసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసి మొక్క పౌరాణికంగా వైద్యపరంగా ఎంతో పవిత్రమైనది అన్నారు. ప్రతి ఇంట్లో తులసిని నాటడం ద్వారా ఆరోగ్యాన్ని, ఆధ్యాత్మిక శుభతను పొందవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా

---

### పేటలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమం



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

రైతు భరోసా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం అశ్వారావుపేట రైతు వేదిక నందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల తో ముఖా ముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోయకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్, జిల్లా వ్యవసాయ అధికారి వి బాబూరావు హాజరయ్యారు. జిల్లా లో ఇప్పటి వరకు 1,76,236 మంది రైతులకు రూ.305.09 కోట్లు అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ రైతులకు 45,058 రైతులకు రూ.81.39 కోట్లు మేర జమ చేయటం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో బయోచార్ తయారీ, అజోల్లా పెంపకం, మునగ సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని పండగ చేశాం..

కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

అల్వాల్ రైతు వేదిక వద్ద రైతుల సంబరాలు

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ తదితరుల చిత్రపటాలకు పాలాభిషేకం

గత ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్



షాద్ నగర్: 'తొమ్మిదిరోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేశాం. 1600రైతు వేదికల వద్ద 71లక్షల మంది రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. వ్యవసాయం దండగ అనే పరిస్థితుల నుంచి పండగ చేశాం..అని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల్ రైతువేదిక వద్ద వానకాలం పంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా కింద ఇచ్చిన నిధులకు సంబంధించి రైతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మండల పార్టీ అధ్యక్షులు వీరేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ.. మా మొదటి ప్రాధాన్యం రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులు అని పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు 2లక్షల్లోపు రైతు రుణ మాఫీ చేస్తాం అని చెప్పాం. చెప్పినట్లే 25లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశాం అన్నారు. గత ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి అని చెప్పారనీ మేం వరి కొనుగోలు చేస్తాం అని చెప్పాం అన్నారు. పండించిన ప్రతి గింజను కొనుగోలు చేశామని సన్న వరి ధాన్యం రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశాం అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేశారనీ శకుని మామకు శనీశ్వర అల్లుడు దొరికిండనీ జనాలు అనుకుంటున్నారని ఘాటు విమర్శలు చేశారు. రూ.8లక్షల కోట్ల అప్పుల రాష్ట్రాన్ని మాకు ఇచ్చారనీ భూములు అమ్ముకుని జేబులు నింపుకున్నారనీ హరీష్‌రావుకు మొయినాబాద్‌లో, కేటీఆర్‌కు జన్వాడలో, కేసీఆర్‌కు గజ్వల్‌లో ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది అని రాష్ట్ర ప్రజలు రైతులు ప్రశ్నిస్తున్నారని, కేసీఆర్ కుటుంబ సభ్యులు శ్రీమంతులు ఎలా అయ్యారు..? రాష్ట్రం ఎందుకు దివాళా తీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తామన్నారు. కేసీఆర్ పదేళ్లలో మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పండి.. మేం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? కేసీఆర్ కాళేశ్వరం పేరిట మీరు లక్ష కోట్లు దోచుకున్నారు. మేం రైతుల కోసం లక్ష 40వేల కోట్లు ఖర్చు చేశాం' అని పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని శిరీష, సురేష్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆనంద్ అనసూయ గోపాల్ సుదర్శన్ రూపా నాయక్ కిషన్ నాయక్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం రైతు భరోష



తెలుగు వెలుగు ప్రతినిధి

(ఎయిర్ గట్లమండలం) నిజామాబాద్ జిల్లాఈ రోజు ఏర్గట్ల మండల కేంద్రములో ప్రభుత్వం రైతు భరోష క్రింద సాగు భూములకు డబ్బులు పడటంతో రైతు వేదికలో సమావేశం నిర్వహించుకొని సీఎం రేవత్ రెడ్డి గారి సందేశం తర్వాత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎకరముకు 12 వెయ్యిల చొప్పున 6 నెలలకు సగమలో భాగముగా ఈసారి 6000 రూపాయల చొప్పున సాగు భూమికి రైతులందరికీ డబ్బులు పడటంతో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మద్దతు ప్రకటిస్తూ రైతులు మోటార్ సైకిలు ర్యాలీ గ్రామములో నిర్వహించి బస్టాండ్ వద్ద టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సీఎం రేవంత్ రెడ్డి, ఉప సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు గార్ల చిత్ర పటాలకు పాలభిషేకం చేసి అనుకూలముగా నినాదాలు చేసిన మండల రైతులు. ఇట్టి కార్యక్రమములో మండల రైతులు అత్యధికముగా, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

స్టేట్‌మెంట్లు ఇస్తున్న

## అందరూ ట్యాపింగ్ బాధితులే !



తెలుగు వెలుగు ప్రతినిధి,

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకూ ఆధారాలు సేకరించిన పోలీసులు ఇప్పుడు బాధితుల స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు. నేరుగా ట్యాపింగ్ చేసినట్లుగా ఆధారాలు లేకపోయినా.. సర్వీస్ ప్రోవైడర్లకు మావోయిస్టు సానుభూతిపరుల పేరుతో నెంబర్లు ఇచ్చి చేసిన ట్యాపింగ్ ఆధారాలు బయటపడటంతో పోలీసులు దూకుడు చూపిస్తున్నారు. ప్రణీత్ రావు మొత్తం ట్యాపింగ్ వ్యవహారాల గుట్టు విప్పుతున్నట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలో ఫోన్లు ట్యాప్ అయిన నెంబర్లకు చెందిన వారిని పోలీసులు పిలిచించి ప్రశ్నిస్తున్నారు. వారి వద్ద నుంచి స్టేట్ మెంట్లు తీసుకుంటున్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, రఘునందన్ రావుతో పాటు చాలా మంది నేతల్ని పిలుస్తున్నారు. అలాగే ఇతర నేతలకు సన్నిహితంగా ఉన్న వారి నెంబర్లు ట్యాపింగ్ జాబితాలో ఉంటే వారినీ పిలుస్తున్నారు. ఇందులో ఏపీకి చెందిన వారి పేర్లు ఉంటాయా.. వారిని పిలుస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది.వైఎస్ షర్మిల ఇప్పటికే తాను స్టేట్ మెంట్ ఇస్తానని ప్రకటించారు. ఈటల రాజేందర్ ట్యాపింగ్ నిజమని తన వద్ద ఉన్న సాక్ష్యాలు ఇచ్చారు. కఠిన చర్యుల తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంలో పోలీసులు తదుపరి తీసుకోబోయే చర్యలపై ఉత్కంఠ నెలకొంది. ఈ కేసు వ్యవహారంలో సంచలన విషయాలు బయట పెట్టి.. అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది

## ఆందోళనలో రైతు వేదిక సంబరాలు

దామోదర రాజా నరసింహా

ఆదేశాల మేరకు. మునిపల్లి మండల కేంద్రం

లోని రైతు వేదిక లో రైతు భరోసా సంబురాలు



తెలంగాణ తెలుగు వెలుగు సదాశివపేట్

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మత్రి వర్యులు దామోదర రాజా నరసింహా ఆదేశాల మేరకు. మునిపల్లి మండల కేంద్రం లోని రైతు వేదిక లో రైతు భరోసా స%శీ%బురాలు. 9. రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో వేసిన ఘనత ప్రజా ప్రభుత్వనిధి. రైతు భరోసా సంబురాలల్లో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ అనిత మేడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ ఉప అధ్యక్షులు రసూల్ పటేల్ . సీనియర్ నాయకులు రాజు దొర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు తాజా మాజీ ఎంపీటీసీ పాండు సీనియర్ నాయకులు మక్షుద్ పటేల్ మునిపల్లి గ్రామ యువ నాయకులు నరేష్. మార్కెట్ కమిటీ డైరాక్టర్ మహేష్. అమరేశ్వర్ తాటిపల్లి గ్రామ నాయకులు ప్రదీప్ రైతులు మరియు యువత పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## రూ.3.44కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

రూ.3.44కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం లో శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటించి అంగన్వాడీ భవనంలు, సిసి రోడ్లు, స్కూల్ ప్రహరీ గోడలు, మోటారు పంపులు, వాటర్ పైప్ లైన్ వంటి పలు అభివృద్ధి పనులను





ఆయన ప్రారంభించారు. లబ్దిదారులకు మంజూరి కాబడిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మార్గం మధ్యలో వరి నాట్లు వేసే కూలీలతో కలిసి వారితో ముచ్చటించి వారితో కలిసి నాటు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు, మండల నాయకులు, మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

## అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండిరచండి

తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట ఆర్‌సి

ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండిరచంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ ప్రపంచ ప్రజలను కోరారు. ఇరాన్‌పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా మంగళవారం మాస్ లైన్, ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్, దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం



చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది, మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు? దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండిరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్ రావు, కుంజా అర్జున్, తెల్లం సత్యం, కణితి చిన్న జోగారావు, సున్నం రామారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల దాష్టీకం.. అవ్వా తాతలను గెంటేసి.. ఇంటికి తాళం



తెలుగు వెలుగు ప్రతినిధి,

అవసరం ఉన్నా, లేకున్నా రుణం ఇస్తామంటూ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు వెంటపడతారు. ఎలాంటి పత్రాలు లేకున్నా వెంటనే నిమిషాల్లో రుణం మంజూరు చేసేస్తారు. షూరిటీలు లేకున్నా పర్వాలేదంటారు. తీరా రుణం తీసుకున్న తరువాత ఒక నెల వాయిదా లేటయినా వెంటనే ఇంటి మీద పడిపోతారు. నలుగురిలో పరువు తీసేస్తారు. నానా దుర్భాషలాడుతూ దౌర్జన్యాలకు దిగుతారు. ఇటీవల కాలంలో ప్రైవేటు ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల బెదిరింపులకు తట్టుకోలేక కొంతమంది బాధితులు ఆత్మహత్యలు కూడా చేసుకున్న ఉదంతాలు కూడా ఉన్నాయి. సాధారణ బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలంటే సవాలక్ష సవాళ్ళు ఎదురవుతుండటంతో ఈజీగా డబ్బులు ఇచ్చే ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల బారిన పడి రుణగ్రహీతలు ఇళ్ళు, ఒళ్ళు గుల్లచేసుకుంటున్నారు.ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామంలోని ఎస్‌టి కాలనీలో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు దౌర్జన్యానికి దిగారు. అప్పు కట్టలేదన్న సాకుతో ఇంట్లోని వారందర్నీ బయటకు పంపి ఇంటికి తాళం వేశారు. ఫైవ్ స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల నిర్వాహకం వెలుగులోకి వచ్చింది. బింగినపల్లి ఎస్‌టి కాలనీలో ఉంటున్న పొట్లూరి వెంకటరాజా కుటుంబ అవసరాల నిమిత్తం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ దగ్గర ఇల్లు తాకట్టు పెట్టి, 2.50 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నారు. ఫైనాన్స్ వాళ్లకు నెలనెలా డబ్బులు జమ చేస్తూ వచ్చాడు.అయితే తీసుకున్న రూ. 2.50 లక్షల్లో 1.70 లక్షల రూపాయలు మాత్రమే కట్టారంటూ ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు గత కొన్ని రోజులుగా వెంకటరాజా వెంటపడుతున్నారు. నెలనెలా వాయిదాల పద్ధతిలో డబ్బులు కట్టుకుంటూ వస్తున్న సమయంలో తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొంత జాప్యం జరిగిందని, త్వరలోనే తీర్చేస్తానని వెంకటరాజా వేడుకున్నాడు. అయితే రికవరీ ఏజెంట్లు వెంకటరాజా మాటలను వినకుండా దౌర్జన్యానికి దిగారు. ఇంట్లోకి వచ్చి కుటుంబ సభ్యులను బయటకు పంపించి ఇంటికి తాళం వేసుకుని వెళ్ళిపోయారు.మధ్య ఆర్థిక ఇబ్బందుల వలన ఒక్క నెల డబ్బులు కట్టలేదని ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు ఇంటికి తాళం వేయడం అన్యాయమంటూ వెంకటరాజా తల్లిదండ్రులు పొట్లూరి వెంకటేశ్వర్లు, వెంకాయమ్మ వృద్ధ దంపతులు వాపోతున్నారు. ఇంటికి తాళం వేయడంతో దిక్కుతోచని స్థితిలో ఇంటి ముందు కూర్చుని రోదిస్తున్నారు. కుమారుడు హైదరాబాద్‌లో బేల్దారు పని చేసుకుంటూ.. డబ్బులు పంపిస్తూ ఉండేవాడు. ఒక్క నెల డబ్బులు పంపించలేక పోయారేసరికి ఫైవ్‌స్టార్ కంపెనీ రికవరీ ఏజెంట్లు బలవంతంగా ఇంట్లో నుంచి బయటికి నెట్టేసి ఇబ్బందులకు గురి చేశారని గోడు వెళ్ళబోసుకున్నారు. ఇంటికి తాళం వేశారని, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు వేడుకుంటున్నారు

## 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ

'రైతు భరోసా'పై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి

శంకర్ సంతృప్తి

రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం విజయోత్సవాలపై

ఆనందం

రైతుల పక్షం కాంగ్రెస్ ప్రభుత్వం




తెలుగు వెలుగు ప్రతినిధి,

రాష్ట్రవ్యాప్తంగా నేడు రైతు భరోసా విజయోత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడడం ఎంతో భాగ్యం అని – రైతు సంక్షేమంలో రాజీ పడకుండా రైతు భరోసా నిధుల జమ – గతంలో ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో రూ.9 కోట్లు అన్నదాతల ఖాతాల్లోకి వచ్చాయని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం అమలు తీరుపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రైతుభరోసా నిధుల జమ ఎంతో ఆనందాన్ని నింపిందని అన్నారు. ఈ నెల 16న ఖరీఫ్ సీజన్‌లో 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు, కోటీ 49 లక్షల 35 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన రైతు భరోసా నిధుల జమ ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తామని ప్రకటించారనీ సోమవారం వరకు 15 ఎకరాలలోపు భూములకు సంబంధించి 67 లక్షల వెయ్యి మంది రైతులకు రూ.8 వేల 284 కోట్ల రూపాయలు జమ చేసినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.9 రోజులలో రూ.9వేలకోట్లు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ప్రశంసించారు. రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 2 ఎకరాల వరకు రూ.2 వేల 349 కోట్లు, రెండో రోజు 3 ఎకరాల వరకు రూ.3 వేల 901 కోట్లు, మూడో రోజు 4 ఎకరాల వరకు రూ.5 వేల 215 కోట్లు, నాలుగో రోజు 5 ఎకరాల వరకు రూ.6 వేల 404 కోట్లు, ఐదో రోజు 7 ఎకరాల వరకు రూ.7 వేల 310 కోట్లు, ఆరో రోజు 9 ఎకరాల వరకు రూ.7 వేల 770 కోట్లు, ఏడో రోజు 15 ఎకరాల వరకు రూ.8 వేల 284 కోట్లు విడుదల చేశామని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు. మిగిలిన సుమారు రూ.400 కోట్లు ఇవాళ రైతుల ఖాతాల్లో జమ అయిపోయాయని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి తొమ్మిది రోజుల్లో 70 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ, రైతు సంక్షేమంలో రాజీ పడకుండా వానాకాలం రైతుభరోసా పథకాన్ని పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రివర్గంకు షాద్ నగర్ నియోజకవర్గ రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. నేటితో వానాకాలం రైతు భరోసా డబ్బుల పంపిణీ పూర్తి కానున్నందున, ప్రారంభోత్సవం తరహాలోనే ముగింపును కూడా ఘనంగా జరుపుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవాలు చేయడం అదేవిధంగా నియోజకవర్గం లో కూడా పెద్ద ఎత్తున ఈ సంబరాలు జరగడం సంతృప్తినిచాయని ఈ సందర్భంగా ఆయన మంగళవారం పేర్కొన్నారు

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం నాగేందర్ యాదవ్

## క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.లి





---

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకున్న వి జగదీశ్వర్ గౌడ్



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాద్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామక పత్రాన్ని టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతులమీదుగా స్వీకరించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్..టీపీసీసీ కార్యవర్గ సమావేశం - గాంధీ భవన్‌లో నిర్వహించరు..టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు అధ్యక్షతన గాంధీ భవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది..ఈ సమావేశానికి ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు,ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులుకినియామక పత్రాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిలు మరియు పలువురు నాయకులు హాజరయ్యారు

## జర్నలిజం....సమాజానికి కావాలి నిజమైన జర్నలిజం




తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

గున్నాల అనిల్ రెడ్డిసీనియర్ జర్నలిస్ట్,తెలుగు వెలుగు పత్రిక సంపాదకులు జర్నలిజం అంటే బ్రోకరిజం కాదు.. తూటా లేని తుపాకి లాంటిది. రక్తం చూడని కత్తి లాంటిది.. నేలను చదును చేసే నాగలి వంటిది.. జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు, జర్నలిస్ట్ అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని, అవినీతి లొసుగులను బయటకులాగే వేటగాడు.. పొలంలో విత్తుని మొలకెత్తించడానికి రైతు తన శ్రమను ఎలా ధారపోస్తాడో, ఒక వార్తను సేకరించడానికి, జర్నలిస్ట్ తన సర్వశక్తులూ ఉపయోగిస్తాడు. రైతుది బ్రతుకు పోరాటం. నిజమైన జర్నలిస్ట్ ది మంచిని బ్రతికించాలనే ఆరాటం. జర్నలిజం బ్రతుకు అక్షరాల వెంట పరిగెడుతుంది ఉరుకుల పరుగుల జీవితంలో, తన చుట్టూ ఎన్ని సమస్యలు చుట్టిముట్టినా తట్టుకుని సమాజంలో ఉన్న సమస్యలకి పరిష్కారం చూపించాలనే తపనతో, కనిపించిన ప్రతి దాంట్లో జర్నో కోణాన్ని వెతుక్కుంటాడు. నిజమైన జర్నలిస్ట్. అలా రోజూ కామన్ మ్యాన్ లా ఆలోచించి జర్నీ మొదలు పెడతాడు జర్నలిస్టు... ఆ గడియారం ముల్లు ఒకటి నుండి పన్నెండుదాకా తిరిగితే.. జర్నలిస్టు లోకం చుట్టు తిరుగుతూ, 24 గంటలు అదే ధ్యాసలో బ్రతికేస్తాడు. నిజమైన జర్నలిస్ట్ కు పని గంటలు ఉండవు. నిద్రపోనంత వరకు, బుర్ర మాత్రం సమాజం చుట్టే తిరుగుతూ ఉంటుంది. తాను పడే వేదనలో, తన మెదడులో మెదిలే ఆలోచనల్లో ఎలాంటి స్టోరీలు రాయాలి, కళ్ల ముందు ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించేలా వాటిని ఎలా ప్రెజెంట్ చేయాలి, ఏ కోణంలో రాస్తే బాగుంటుంది, కంటికి కనిపించిన స్టోరీని ఏ యాంగిల్లో ప్రజంటేషన్ చేయాలి, అని బుర్ర వేడెక్కిపోయేలా ఆలోచిస్తుంటాడు. ఇలా ఆలోచించి ఆలోచించి అనారోగ్యం కొని తెచ్చుకుంటాడు.. తనకు తెలియకుండానే బాడీ మొత్తం స్లో పాయిజన్ ఎక్కించేసుకుంటాడు... ఇలా అందరి గుండెచప్పుళ్లు వినే ఎందరో జర్నలిస్టులు.. తమ గుండెను మాత్రం కాపాడుకోలేక పోతున్నారు. "నేటి సమాజంలో జర్నలిజం అంటే దోపిడిలా" మారింది. "జర్నలిజం పేరు చెప్పుకుని జేబులు నింపుకుంటున్న" "చోరులను" చూసి "అక్షరాలు సిగ్గుపడుతున్నాయి". అక్షరాలను ఆయుధాలుగా మార్చే చేతులు "అవినీతిపనులకు" అడ్డాగా మారుతుంటే "కలం" కూడా "కన్నీరు" కారుస్తుంది.. సోదరులారా జర్నలిజం అంటే బ్రోకరిజం కాదు.. తూటా లేని తుపాకి లాంటిది. రక్తం చూడని కత్తి లాంటిది.. నేలను చదును చేసే నాగలి వంటిది.. కాబట్టి అక్షర యజ్ఞం చేయండి "నిజాయితీగా" జీవించండని ప్రతి అక్షరం అనుక్షణం జర్నలిస్టులను వేడుకుంటుంది. కానీ "ఈ వేదన నిజమైన జర్నలిస్టుకు" మాత్రమే అర్థం అవుతుంది.. నువ్వు అనుకుంటావు అక్షరాలకు ఊపిరి పోస్తున్నా అని, కాని నీకో గుర్తింపును ఆ అక్షరాలే సంపాదిస్తున్నాయనే విషయాన్ని విస్మరించకు మిత్రమా. ఎందుకంటే అమ్మ అన్న పదాన్ని రాయాలి అన్న అక్షరమే తోడవ్వాలి. ఇదే నిజమైన జర్నలిజం.

## హైదరాబాద్ జూబ్లీహిల్స్లో ఓ ప్రముఖ వ్యాపార వేత్త ఇంటి వద్ద

### నిన్న అర్ధరాత్రి వెలిసిన ఒక కాంక్ష విగ్రహాంలి



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్

ఈ విగ్రహం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది అని అటుగా వెళ్లే మహిళలు తమ పిల్లలు ఎక్కడ చూస్తారు అనే భయం తో ఆ విగ్రహాన్ని అక్కడ పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య లు ఎదురవుతున్న కానీ పోలీసులు పెద్ద సమస్య గా ఎర్పడిన అధికారుల ఆదేశాలకోసం ఎదురు చూస్తున్న ప్రముఖ వ్యాపార వేత్త అయినందున పోలీసులు తగు చెర్యలు కోసం ఎదురు చూస్తున్నారు.. మహిళా సంఘాలు దీనిమీద ఎటువంటి చెర్యలు తీసుకుంటారనే పరిస్థితి ఎదురుకొంది...

---

# చిరు వ్యాపారస్తులతో సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి



తెలుగు - వెలుగు తూ.గో.జిల్లా బ్యూరో

అనపర్తి : సమస్యను ఆమోదయోగ్యమైన విధంగా పరిష్కరించుకోవాలని సమస్య జటిలం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అనపర్తి చిర్ల తిలక్ రెడ్డి వర్తక సంఘం కళ్యాణ మండపంలో చిరు వ్యాపారస్తుల నుండి సూచనలు సలహాలు తీసుకోవడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ స్థానిక దేవి చౌక్ నుండి రైల్వే స్టేషన్ వరకు ట్రాఫిక్ వలన ముఖ్యంగా రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమస్య పరిష్కారానికి ఎంపీడీవో మండ కృష్ణారెడ్డి లేదా పోలీస్ స్టేషన్లో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మల్లిడి ఆదినారాయణ రెడ్డి మరో ఇద్దరు నేతలు, అదే విధంగా వర్తక సంఘం సభ్యులు మరో ఇద్దరు సమావేశమై ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సీనియర్ నేత మల్లిడి ఆదినారాయణ రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, సిఐ సుమంత్, ఎస్ ఐ శ్రీను నాయక్, మామిడిశెట్టి శ్రీను, చిరు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ భవనాన్ని అప్పగించాలని కోరిన న్యాయవాదులు



తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

నియోజకవర్గ కేంద్రం అనపర్తిలో ఆర్టీసీకి సంబంధించిన భవనంలో ప్రస్తుతం అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొనసాగుతుంది. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కార్యాలయంలో బార్ కమిటీ అధ్యక్షులు మేడపాటి రవి షణ్ముఖ రెడ్డి, ఏ జి పి కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఇంకా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యేని కలిసి ఆ భవనం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు కేటాయించేందుకు సహకరించాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తన సహకారం అందించడం జరుగుతుందని న్యాయవాదుల కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భాస్కర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, పట్నాయక్, శ్రీరామ్ తదితరులు ఉన్నారు

# ఇప్పటికీ రైతులకు అందని అన్నదాత సుఖీభవ : మాజీ ఎమ్మెల్యే సత్తి విమర్శ




తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అన్నదాత సుఖీభవ కింద నిధులు జమ చేస్తామని చెప్పి ఒక రూపాయి కూడా జమ చేయలేదని రెండో ఏడాది మొదలైన ఇప్పటికీ రైతులకు ఆర్థిక సహాయం అందలేదని అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. మంగళవారం పెదపూడి తహసిల్దార్ కి రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సత్తి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడైనా రెండేళ్ల సొమ్ము రూ.40 వేలు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలోనూ రైతులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని సీఎంఆర్ కింద కొనుగోలు చేస్తామన్న వాగ్దానంతో కొంతమందికి మాత్రమే చెల్లింపులు చేసి మిగతా వందలాది రైతులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పెదపూడి మండలాన్ని ఉదాహరణకు తీసుకుంటే సుమారు 550 మంది రైతులకు రూ.55 కోట్లు బకాయి పడటం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సత్తి వివరించారు. బిక్కవోలు మండలంలోని ఇదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శించారు. రైతులకు ఎకరానికి పది వేల నష్టం కలుగుతుందని స్థానిక రైతులే వాపోతున్నారని మాజీ ఎమ్మెల్యే చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పూర్తిగా నష్టాల్లో కూడుకుపోయారని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితి మారకపోతే రైతులు పూర్తిగా ఈ ఎంసాయి మానేయాల్సిన పరిస్థితి వస్తుందని మాజీ ఎమ్మెల్యే సత్తి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే సత్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# అమరావతికి మీ అభిప్రాయం చెప్పండి.. ప్రజలకు సీఆర్డీఏ వినతి

అమరావతి, జూన్ 24: అమరావతి అభివృద్ధి విషయంలో ప్రజల నుంచి సీఆర్డీఏ సలహాలు, సూచనలు కోరింది. ఏపీ సీఆర్డీఏ విజన్ 2047 పేరుతో ఆన్‌లైన్‌లో ప్రశ్నావళి రూపొందించింది సీఆర్డీఏ. విజన్‌లో అమరావతి ప్రాంత ప్రజలు భాగస్వామ్యులై తమ ఆలోచనలు, సూచనలు ప్రాధాన్యతలు, అభిప్రాయాలు చెప్పాలని విజ్ఞప్తి చేసింది. 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దేశంలోనే అతి పెద్ద ప్రణాళిక ప్రాంతంగా అమరావతి ఉందని సీఆర్డీఏ వెల్లడించింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాల పరిధిలో విస్తరించినట్లు తెలిపింది.మంగళగిరి, తాడేపల్లి లాంటి పట్టణాలతో పాటు 900 గ్రామాలున్న ప్రాంతమని పేర్కొంది. సీఆర్డీఏ విజన్ 2047పై పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు ఇవ్వాల్సిందిగా ప్రజలను సీఆర్డీఏ అభ్యర్థించింది. కాగా.. ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి రాజధాని నిర్మాణాన్ని సీఆర్డీఏ ద్వారా నోడెల్ ఏజెన్సీగా నిర్మిస్తోంది. అమరావతి నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలకు సంబంధించి ప్రజల నుంచే సూచనలు, సలహాలు కోరేందుకు సీఆర్డీఏ ఓ లింక్‌ను రూపొందించింది. దానికి సంబంధించి ఓ ప్రశ్నావళిని కూడా సిద్ధం చేసింది. విజన్ 2047 ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం అనే విధంగా ప్రశ్నావళిని తయారు చేసింది. అమరావతి నిర్మాణం ఏ విధంగా ఉండాలని, పర్యావరణం ఎలా ఉండాలి వంటి అంశాలపై ప్రశ్నలను సిద్ధం చేసింది.ముందుగా సీఆర్డీఏ చెందినవారా?.. ఇతర రాష్ట్రాల



చెందినవారా? లేక విదేశాల్లో ఉంటున్నారా అనే అంశాన్ని ఓ ప్రశ్నగా ఇచ్చారు. ఆపై ఏపీ రాజధాని ప్రాంతానికి మొదటి మూడు ప్రాధాన్యతలు ఏంటి అంటూ మరో ప్రశ్న సంధించారు. వీటితో పాటు రాజధాని ప్రాంత ఆర్థిక వృద్ధికి వీటిలో ఏ అంశాలు ప్రధానంగా తీసుకోవాలి.. పరిశ్రమల అభివృద్ధా? వ్యవసాయమా? అంటూ రకరకాల ఆప్షన్స్ ఇస్తూ.. పది నుంచి పన్నెండు వరకు ప్రశ్నలను ప్రజలకు సీఆర్డీఏ సంధించింది. దీనికి సంబంధించిన లింక్‌ను రాష్ట్ర ప్రజలందరికీ కూడా చేరవేసే ప్రక్రియను సీఆర్డీఏ మొదలుపెట్టింది. అమరావతిలో పర్యావరణం, ఆర్థికపరమైన అభివృద్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాల మేరకు ముందుకు వెళ్లాలని సీఆర్డీఏ భావిస్తోంది. గతంలో మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిన తర్వాత బిల్డింగ్‌లకు సంబంధించి ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకున్న విషయం తెలిసిందే.

# ఇరాన్ నుంచి భారత్ చేరిన మరో 292 మంది

న్యూఢిల్లీ: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. తాజాగా ఇరాన్ నుంచి మరో 292 మంది భారతీయులు న్యూఢిల్లీ చేరుకున్నారు. మసాద్ నుంచి వీరంతా ప్రత్యేక విమానంలో మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు న్యూఢిల్లీ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకున్నట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు.ఇరాన్ నుంచి ఇంతవరకూ 2,295 మంది భారతీయులను వెనక్కి తీసుకు వచ్చినట్టు జైశ్వాల్ చెప్పారు. వీరితో పాటు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న 165 మంది భారతీయులను ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన సి-17 మిలటరీ రవాణా విమానంలో భారత్‌కు తీసుకువచ్చారు. ఢిల్లీ విమానాశ్రయంలో వీరిని కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ రిసీవ్ చేసుకున్నారు.ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతుండటంతో



అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత వారంలో 'ఆపరేషన్ సింధు'ను చేపట్టింది. భారతీయులను తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం తమ గగనతలాన్ని తెరవడంతో అక్కడి భారతీయులను ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నారు. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు జరుపుతుండటంతో ఇజ్రాయెల్‌లోని భారతీయులనూ 'ఆపరేషన్ సింధు'తో వెనక్కి రప్పిస్తున్నారు.

# ఇంట్లో అతి ఖర్చులు.. ఇలా కంట్రోల్ చేయండి..

%డబ్బు ఆదా చేయడం చాలా ముఖ్యం. డబ్బు ఆదా చేయడం వలన భవిష్యత్తులో ఆర్థికంగా సురక్షితంగా ఉండవచ్చు. ఊహించని ఖర్చులను ఎదుర్కోవడానికి, ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుంది. కాబట్టి, ప్రతి ఒక్కరు తమ జీతంలో వచ్చే ఆదాయం నుండి కొంత సేవింగ్స్ ఉంచుకోవాలి. ఇలా చేయడం వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వాటిని ఎదుర్కోవడం సులభం అవుతుంది. అయితే, ఈ కాలంలో డబ్బు సంపాదించడం కంటే ఖర్చులను నియంత్రించడం, పొదుపు చేయడం చాలా మందికి పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే వచ్చే అదాయంతో పాటు ఖర్చులు కూడా అలానే పెరుగుతున్నాయి. అయితే, ఈ చిన్న అలవాట్లను మార్చుకుంటే పరిస్థితి కాస్త మెరుగుపరచుకోవచ్చుఅవసరాలకు మాత్రమే.

# లాస్ ఏంజెలెస్‌లో థీమ్ తానా-2025 పోటీలు విజయవంతం

%ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ద్వైవార్షిక 24వ మహాసభలు జూలై 3, 4, 5 తేదీల్లో జరగనున్న సందర్భాన్ని పురస్కరించుకుని వివిధ నగరాల్లో థీమ్ తానా (%ఔష్ట్రఆఎ ూాచీూ ఔశీఎజూవ్‌ఖ్‌ఆశీఅం%) పోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా లాస్ ఏంజెలెస్‌లో నిర్వహించిన థీమ్ తానా పోటీలకు మంచి స్పందన వచ్చింది.%ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన నందన్ పొట్లూరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్లాసికల్ సోలో సింగింగ్, ఫిల్మీ సింగింగ్, గ్రూపు డ్యాన్స్ విభాగాలతో ప్రేక్షకులను అలరింపజేసింది. ఇందులో ముఖ్యంగా జూనియర్ కేటగిరీ, సబ్ జూనియర్ కేటగిరి పిల్లలు పాటలు, నృత్యాలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు.2.%యజూఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టాస్క్, లాటా, నాట్స్, ఆలంబన ఫౌండేషన్, ఏకం యూఎస్ఏ, లారా, తానా ప్రతినిధులు హాజరయి విజేతలకు మెడల్స్ అండ్ ట్రోఫీస్ బహుకరించారుఈ కార్యక్రమ నిర్వహణలో లాస్ ఏంజెలెస్‌లో ఉన్న పలువురు తానా నాయకులు, లోకల్



ఆర్గనైజేషన్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. పూర్వపు తాన రీజినల్ ప్రతినిధి, సురేష్ కందేపు మాట్లాడుతూ తానా టీం స్పిరిట్ గురించి వివరించారు. ప్రస్తుత తానా రీజినల్ ప్రతినిధి హేమ కుమార్ గొట్టి మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# నేను నిత్య పెళ్లికూతురిని కాదు..

: నిత్య పెళ్లికూతురు వ్యవహారంలో ట్విస్ట్ నెలకొంది. ఆమె రివర్స్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ రామచంద్రపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తప్పుడు ఆరోపణలు చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. తాను నిత్య పెళ్లికూతురుని కాదని వివరణ ఇచ్చింది. తాను మోసం చేశానంటున్న 12 మందిని తీసుకువచ్చి నిజనిజాలు తేల్చండి అంటూ సవాల్ చేసింది. న్యాయం కోసం తాను చాలా మంది రాజకీయ నాయకులకు పిర్యాదు చేసినా ఫలితం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసిందిభార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడాకుల కోసం ప్రయత్నిస్తున్న వారే ఆమె లక్ష్యం. ఇలా రెండేళ్లలో ఏకంగా డజను పెళ్లిళ్లు చేసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ నిత్య పెళ్లికూతురి బాగోతంపై పలువురు బాధితులు అమలాపురంలోని జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారుకోనసీమ జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందినట్లుగా భావిస్తున్న యువతి, మరో ముగ్గురు సభ్యులతో కలిసి ముఠాగా ఏర్పడింది. రెండేళ్లలో 12 మందిని పెళ్లి చేసుకుంది. వారి టార్గెట్ ఒక్కటే.. డబ్బు. ముందుగా... భార్యతో విభేదాలు వచ్చి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నవారు, పెళ్లికాని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ధనవంతులను టార్గెట్ చేసుకుంటారు. భార్యకు దూరంగా ఉండే భర్తలతో ఆమె పరిచయం చేసుకుని సన్నిహితంగా ఉంటుంది. తనను పెళ్లి చేసుకునే వరకు కథ నడుపుతుంది. ఆమె కుటుంబ సభ్యులుగా.. మరో ముగ్గురు సహకరించేవారు. అయితే పెళ్లి చేసుకున్న తర్వాత ఆమె అత్తవారి ఇంటికి వెళ్లేది కాదు. భర్త ఎదురుతిరిగితే కేసులు పెడతామని బెదిరించేది. రహస్య పెళ్లి, కాపురానికి సంబంధించిన ఫొటోలు దగ్గర పెట్టుకుని, వాటినే చూపిస్తూ ఎందరినో బ్లాక్‌మెయిల్ చేసి రూ. లక్షల్లో దోచుకునేవారు. ఇలా రెండేళ్ల కాలంలో 12 మందిని పెళ్లి చేసుకుని వారి కుటుంబాల నుంచి రూ. కోట్లలో ఆస్తులు, డబ్బులు కాజేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.యువతి వల్ల మోసపోయిన కుటుంబాల వారంతా ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కొవ్వూరు, నర్సాపురం ప్రాంతాలకు చెందిన బాధితులు. వారంతా అమలాపురం ఎస్పీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్సులో ఫిర్యాదులు అందజేశారు.

# ఎయిర్ ఇండియా విమానంలో ఏడుగురికి అస్వస్థత

ముంబై: లండన్ నుండి ముంబైకి వెళుతున్న ఎయిర్ ఇండియా విమానంలో సోమవారం ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది అస్వస్థతకు గురయ్యారని టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఏడుగురిలో ఇద్దరు ప్రయాణికులు ఇద్దరు క్యాబిన్ సిబ్బంది అనారోగ్యంతో బాధపడుతున్నారని, వారిని తదుపరి పరీక్ష కోసం నగరంలో ల్యాండింగ్ సమయంలో వైద్య గదికి తీసుకెళ్లి వారిని పరిక్షించి డిశ్చార్జ్ చేశారని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఎయిర్‌లైన్స్ తెలిపిందిలండన్ హీత్రో నుండి ముంబైకి వెళ్లే 130 విమానంలో (జూన్ 23) ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది విమానంలోని వివిధ దశలలో తల తిరుగుతున్నట్లు, వికారం ఉన్నట్లు తెలిపారని ఎయిర్‌లైన్ పేర్కొంది. విమానంలో ఉన్న మొత్తం ప్రయాణికులు, సిబ్బంది సంఖ్యను పంచుకోకుండా, విమానం ముంబైలో సురక్షితంగా ల్యాండ్ అయిందిని, అక్కడ ఎయిర్‌లైన్ వైద్య బృందాలు తక్షణ వైద్య సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని తలిపింది. ఈ సంఘటనను ఏవియేషన్ సేఫ్టీ రెగ్యులేటర్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు నివేదించినట్లు ఎయిర్ ఇండియా వివరణ ఇచ్చింది.

## ఉగ్రవాదంపై భారత్ కఠిన వైఖరి.. ప్రధాని మోడీ

: ఉగ్రవాదంపై భారత్ కఠిన వైఖరి అవలంభిస్తుందని ఆపరేషన్ సిందూర్‌తో ఈ విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని ప్రధాని నరేంద్ర మోడీ నొక్కి చెప్పారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తమ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సామాజిక సంస్కర్త శ్రీ నారాయణ గురు, మహాత్మా గాంధీల మధ్య జరిగిన సంభాషణ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం జరిగిన కార్యక్రమంలో మోడీ ప్రసంగించారు. పాకిస్తాన్‌తో ఘర్షణ సమయంలో దేశంలో తయారు చేయబడిన ఆయుధాలు వాటి ప్రభావాన్ని చూపించాయని కొనియాడారు. భారతీయుల రక్తాన్ని చిందించాలనుకునే వారికి ఏ ప్రదేశం సురక్షితంగా లేదని, ఇటీవలే ఈ విషయం స్పష్టమైందన్నారు. వివక్ష లేని, బలమైన భారత్‌ను కోరుకునే వ్యక్తుల ఆదర్శాలపై భారత్ పని చేసిందని నొక్కి చెప్పారు.11 ఏళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రక్షణ రంగాల్లో భారతదేశాన్ని బలోపేతం చేయడానికి కృషి చేసిందన్నారు. భారత్ తన రక్షణ అవసరాలను తీర్చుకోవడానికి విదేశాలపై ఆధారపడటం తగ్గుతోందని, రక్షణ రంగం ఆత్మనిర్భర్‌గా మారుతోందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం 22 నిమిషాల్లోనే శత్రువులను మోకరిల్లేలా చేసిందని చెప్పారు. దేశీయంగా తయారైన ఆయుధాలతోనే దాయాదికి చుక్కలు చూపించామని, భవిష్యత్‌లో మన వెపన్స్ ప్రపంచ వ్యాప్తంగా వినియోగిస్తారని ఆశిస్తున్నట్టు వెల్లడించారు.

# హీరో విజయ్‌కి అన్నాడీఎంకే గాలం.. డిప్యూటీ సీఎం పదవి ఆఫర్..

చెన్నై: డీఎంకే ప్రభుత్వాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్న అన్నాడీఎంకే విజయ్ విషయంలో ఒక మెట్టు దిగిందా?.. 'కలిసివుంటేనే కలదు సుఖం' అన్న నానుడి చందాన ప్రతిపక్ష ఓట్లు చీలకుండా ఉండేందుకు టీవీకేతో పొత్తుకు అన్ని ప్రయత్నాలు మొదలుపెట్టిందా?.. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే విజయ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిందా?.. అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికలకు పది నెలలే సమయం ఉండటంతో ప్రధాన పార్టీలు బలమైన కూటములను ఏర్పాటు చేసుకునే సన్నాహాల్లో తలమునకలైవున్నాయిడీఎంకే కూటమిలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, డీపీఐ, ఎండీఎంకే ముస్లింలీగ్, కొంగు మక్కల్ దేశీయ కట్చి, మనిదనేయమక్కల్ కట్చి ఫార్వర్డ్ బ్లాక్, తమిళగ వాళ్వురిమై కట్చి, మక్కల్ విడుదలై కట్చి, ఆది తమిళర్‌పేరవై, ఎంఎన్ఎం పార్టీలున్నాయి. ఆ కూటమిలో చేరేందుకు పీఎంకేలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం బీజేపీతో పొత్తు ఖరారు చేసుకున్న అన్నాడీఎంకే రాష్ట్రంలో ఎన్డీయేకు నాయకత్వం వహించబోతోంది.ఈ నేపథ్యంలో విజయ్ నేతృత్వంలోని టీవీకేను తమ కూటమిలోకి చేర్చుకునేందుకు అన్నాడీఎంకే అధినేత



ఈపీఎస్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. అన్నాడీఎంకేకు, విజయ్‌కు గణనీయంగా ఓటు బ్యాంకు సమకూరే అవకాశముందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అయితే రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే మాత్రం ప్రతిపక్ష ఓట్లు చీలిపోయే అవకాశముందని సూచిస్తున్నాయి. దీంతో ఆ ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు టీవీకేను తమ కూటమిలో చేర్చుకోవడమే మంచిదని అన్నాడీఎంకే, బీజేపీ భావిస్తున్నాయి. నిజానికి ఆదిలోనే అన్నాడీఎంకే-టీవీకే కలిసి సాగినట్లుగా కనిపించింది.

# జేఎన్‌టీయూలో డిప్యూటీ డైరెక్టర్ పోస్టులకు చెల్లుచీటి

**- పలువురు ప్రొఫెసర్లకు పోస్టింగులు, బదిలీలు**




హైదరాబాద్ సిటీ: జేఎన్‌టీయూలో డిప్యూటీ డైరెక్టర్ పదవులను రద్దు చేస్తూ వర్సిటీ ఉపకులపతి కిషన్‌కుమార్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడేళ్ల కిందట వర్సిటీలోని పలు విభాగాలకు అప్పటి వీసీ కట్టా నర్సింహారెడ్డి డిప్యూటీ డైరెక్టర్ పోస్టులను సృష్టించగా, ఆ నిర్ణయాలకు ప్రస్తుత వీసీ తాజాగా మంగళం పాడారు. కొన్ని విభాగాల్లో డిప్యూటీ డైరెక్టర్ హోదా పోస్టులను కోఆర్డినేటర్ స్థాయికి తెచ్చారురెండు విభాగాల్లో కోఆర్డినేటర్లుగా కొందరు ప్రొఫెసర్లకు పోస్టింగులు ఇవ్వడంతో, మరికొన్ని విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను స్థానచలనం కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎ.ఉమను అదే విభాగంలో సమన్వయకర్తగా నియమించారు%

దూరవిద్య విభాగంలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న ప్రొఫెసర్ ధనలక్ష్మిని అకడమిక్ అఫైర్స్ విభాగంలో సమన్వయకర్తగా, ఎలక్ట్రికల్ విభాగాధిపతి భాస్కర్‌ను పరీక్షల విభాగం కంట్రోలర్‌గా బదిలీ చేశారు. ప్రొఫెసర్ కేహెచ్ ఫణిశ్రీని ఎలక్ట్రికల్ విభాగం హెచ్ఓడీగా నియమించారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా ఉన్న ప్రొఫెసర్ నాగరత్నను కంప్యూటర్ సైన్స్ విభాగానికి బదిలీ చేశారు.

# కన్న కూతురుపై దారుణం..

హైదరాబాద్, జూన్ 24: మానవసంబంధాలు ఎటు పోతున్నాయో తెలియడం లేదు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురి పట్ల ఓ తండ్రి ప్రవర్తించిన తీరు చూస్తుంటే అసలు బంధాలు బతికున్నాయా అని అనిపిస్తుంది. ఆడబిడ్డలకు తండ్రి అంటే వల్లమాలిన ప్రేమ. ఒకప్పుడు ఇంటి యజమానితో ఎంతో భయం, బాధ్యతతో ఉండేవారు. కానీ ఇప్పటి తండ్రులు పిల్లలతో స్నేహంగా ఉంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు. ఎన్ని కష్టాలొచ్చినా తనలోనే దాచుకుని.. తమ కన్న బిడ్డలకు మాత్రం ఏ కష్టం రానీయకుండా చూసుకుంటున్నారు తండ్రులు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే వ్యక్తి గురించి తెలిస్తే.. తండ్రంటేనే ఆడపిల్లలు భయపడిపోతారేమో. కన్న బిడ్డను రక్షించాల్సిన తండ్రే భక్షకుడిగా మారాడు. కామాంధుల చెర నుంచి కాపాడాల్సిన ఆ తండ్రి.. బిడ్డకు అంతులేని దు:ఖాన్ని మిగిల్చాడు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం.హైదరాబాద్‌లోని బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో అమానుష ఘటన చోటు చేసుకుంది. తన రక్తం పంచుకుని పుట్టిన కన్న బిడ్డనే చెరబట్టాలని ప్రయత్నించాడు ఓ తండ్రి. మద్యం ఎలాంటి వారిని ఎలా మారుస్తుందో అందరికీ తెలిసిందే. మద్యం సేవిస్తే ఎదుట ఉంది భార్యో, కూతురో కూడా తెలియకుండా విచక్షణ మరిచి ప్రవర్తించాడు ఓ తండ్రి. స్థానికంగా ఉంటున్న నాగరాజు తాగుడుకు బానిసయ్యాడు. ఇంటిని పోషించకపోవడంతో పాటు సంపాదిస్తున్న భార్యను కూడా చిత్రహింసలకు గురిచేసేవాడు. అంతటితో ఆగకుండా కన్న కూతురిపట్ల కూడా దారుణంగా ప్రవర్తించాడుమద్యం మత్తులో కూతురి శరీర భాగాలు తాకి వేధింపులకు గురిచేశాడు నాగరాజు. భయపడిపోయిన కూతురు పెద్దగా కేకలు వేయడంతో వెంటనే అక్కడకు చేరుకున్న తల్లి.. నాగరాజు బారి నుంచి కుమార్తెను రక్షించుకుంది. ఆపై పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఈ దారుణ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. మద్యం తాగి తరచూ తనపై, తన బిడ్డపై విచక్షణారహితంగా దాడి చేస్తాడని భార్య ఫిర్యాదు చేసింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎంటిఎస్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకూ కౌన్సిలింగ్ నిలిపివేయాలి



విశాఖ : ఎంటిఎస్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకూ కౌన్సిలింగ్ నిలిపివేయాలని ఎంటిఎస్ 2008,1998 జెఏసి డిమాండ్ చేసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ కమిషనర్ చొరవ తీసుకోని న్యాయం చేయాలని కోరుతూ.. మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎంటిఎస్ 2008, 1998 జెఏసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్ టియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు, వెంకటపతి రాజు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా ఏజెన్సీలో పనిచేసిన తమను మళ్లీ సాధారణ బదిలీలలో ఏజెన్సీకే పంపిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే 98 మంది ఎంటిఎస్ ఉద్యోగులను మైదాన ప్రాంతాల బదిలీ చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని జిల్లా విద్యాశాఖ అధికారి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ఉద్యోగాలు చేస్తూ తరచూ అనారోగ్యాలకు గురై వైద్య ఖర్చులు పెట్టుకోలేక ఇబ్బంది కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వచ్చే జీతాలు తక్కువ,ఏజెన్సీ లో పనిచేసి తరచూ అనారోగ్యాల బారిన పడి అప్పులుపాలవుతున్నామన్నారు. అమ్మకు వచ్చే కాస్త జీతంతో హాస్పటల్ చుట్టూ తిరిగేలా చేయకుండా,కుటుంబ పోషణ చేసుకునేలా చూడాలని కోరారు. నియర్ బై రెసిడెన్సి జీవో కొనసాగించాలన్నారు. విశాఖ జిల్లా మైదాన ప్రాంతంలో ఉన్న క్లస్టర్ పోస్టులు అన్ని ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు.

## ట్యాపింగ్ దందా!

హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్ దూకు డు పెంచింది. ఈ కేసులో మరిన్ని కీలక.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తుండగా, ఉన్నతాధికారులతో పాటు రాజకీయ నేతల వాంగ్మూలాలను సిట్ అధికారులు నమోదు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రె స్, బీజేపీ నేతలతో పాటు పలువురు ప్రముఖులు, ఉద్యమకారుల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించింది.సోమవారం సిట్ విచారణకు హాజరైన నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతికుమారి, ఫోన్ ట్యాపింగ్ చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ (ఎస్ఐబీ).. రివ్యూ ప్యానెల్‌ను తప్పుదోవ పట్టించిందని సంచలన వాంగ్మూలం ఇచ్చారు. ఎస్ఐబీ పంపిన నంబర్లపై తాము అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, ట్యాపింగ్ యథేచ్ఛగా జరిగిం దని ఆమె వెల్లడించినట్లు సమాచారంఎస్ఐబీ తప్పుడు సమాచారం..కాంగ్రెస్ నాయకుల పేర్లను మావోయిస్టులుగా చూపుతూ, వారి ఫోన్ నంబ ర్లను ట్యాపింగ్ అనుమతి కోసం రివ్యూ ప్యానెల్ ముందుకు పంపారని శాంతికుమారి పేర్కొన్నట్లు తెలిసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం ఫోన్ ట్యాపింగ్‌కు రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ నుంచి ముందస్తు అనుమతి, ఆపై రివ్యూ కమిటీ ద్వారా కేంద్ర టెలికం శాఖ అనుమతి తప్పనిసరిఅయితే, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోని బృందం సుమారు 618 ఫోన్ నంబర్లను రివ్యూ కమిటీ ముందు పెట్టగా, వాటిలో చాలా వరకు తప్పుడు సమాచారంతో ఉన్నాయని మాజీ సీఎస్ వాంగ్మూలం ద్వారా స్పష్టమవుతోంది. జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు స్టేట్‌మెంట్‌ను కూడా సిట్ అధికారులు రికార్డు చేశారు.ఎస్ఐబీ ఎవరి కనుసన్నల్లో..రివ్యూ ప్యానెల్ అభ్యంతరాలు వ్యక్తంచేసినప్పటికీ ఫోన్ ట్యాపింగ్ యథేచ్ఛగా జరగడంతో, ఎస్ఐబీ ఎవరి నియంత్రణలో పనిచేసింది? ఆ విభాగానికి అసలు బాస్ ఎవరు? తెరవెనుక ఎవరు ఉండి ఇదంతా నడిపించారు? అనే ప్రశ్నలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో విచారణ సందర్భంగా మాజీ డీఎస్పీలు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, డీసీపీ రాధాకిషన్ రావు ఇచ్చిన నేరాంగీకారపత్రంలో అప్పటి బీఆర్ఎస్ సుప్రీం ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఈ కేసులో ఏ1గా ఉన్న ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు మాత్రం డీజీపీ, ప్యానెల్ ఆదేశాలతోనే ట్యాపింగ్ చేసినట్లు చెప్పడం గందరగోళానికి దారితీస్తోందిఎన్నికల సమయంలో ట్యాపింగ్.. నగదు సీజ్.ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సిట్ అధికారులకు తాజాగా ఆధారాలు లభించాయి.ప్రణీత్ రావు నుంచి ట్యాపింగ్ సమాచారం టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుకు చేరేదని, ప్రభాకర్ రావు ఆదేశాలతోనే టాస్క్‌ఫోర్స్ బృందం రంగంలోకి దిగేదని తెలిసింది2018 ఎన్నికల సమయంలో..ప్రణీత్ రావు నుంచి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుకు ట్యాపింగ్ సమాచారం చేరేదని, ఫోన్ ట్యాపింగ్ ద్వారానే ప్యారడైజ్ వద్ద భవ్య ఆనంద్‌ప్రసాద్‌కు చెందిన రూ.70 లక్షల డబ్బును సీజ్ చేసినట్లు సమాచారం. ఆ ఎన్నికల్లో శేరిలింగంపల్లి టీడీపీ అభ్యర్థిగా ప్రసాద్ పోటీచేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో పోటీ చేసిన రఘునందన్‌రావు బంధువులకు చెందిన రూ.కోటి కూడా ఫోన్ ట్యాపింగ్ సమాచారంతోనే బేగంపేటలో రాధాకిషన్‌రావు బృందం సీజ్ చేసింది. మునుగోడు ఉపఎన్నికలో నల్గొండ కాంగ్రెస్ నేతల అనుచరుల నుంచి రూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. రేవంత్ సోదరుడు కొండల్‌రెడ్డి కామారెడ్డిలో అద్దెకు తీసుకున్న ఇంటి యజమాని ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేసినట్లు తెలుస్తోందిఉద్యమకారుల ఫోన్లపైనా నిఘా..తెలంగాణ అమరవీరుల కుటుంబాల ఐక్య వేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సిట్‌కు లేఖ రాశాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ఫోన్లను సైతం ట్యాప్ చేసిందని ఆరోపించాయి. 2018 ఎన్నికల్లో కేసీఆర్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు హరీశ్‌రావు బెదిరించారని, నాగార్జున సాగర్, మునుగోడు ఉప ఎన్నికలతో పాటు 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఉద్యమకారుల ఫోన్లు ట్యాప్ చేసి, అక్రమ కేసులు బనాయించి, నామినేషన్లు వేయకుండా భయపెట్టించారని ఆరోపించారు.

# చరిత్రలో నిలిచిపోయేలా ఉజ్జయిని మహంకాళి బోనాలు



హైదరాబాద్: రాబోయే ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవం సజావుగా జరిగేలా చూసేందుకు ముందస్తు చర్యగా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సికింద్రాబాద్‌లో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగ వేడుకల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త చర్యలపై ప్రధానంగా చర్చలు జరిగాయి. రాజకీయ ప్రభావాలకు తావు లేకుండా చారిత్రాత్మక బోనాలు పండుగను నిర్వహించడం ప్రాముఖ్యతను మంత్రి ప్రభాకర్ నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమం విజయం స్థానిక ప్రజల సహకారంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ ఏర్పాట్లలో పాల్గొన్న వారందరి సహకారాన్ని ఆయన ప్రశంసించారు. భక్తులకు ఏర్పాట్లు, సమస్యలు లేకుండా ఉంటాయని హామీ ఇచ్చారు. మంత్రి ఇచ్చిన కీలక ఆదేశాలలో ఆలయం లోపల ప్రమాదాలను తగ్గించడానికి కొత్త కేబుల్ వైర్లను ఏర్పాటు చేయడం, అలాగే ప్రజా భద్రత కోసం పెద్ద కేడింగ్ జాలి ఏర్పాటు చేయడం ఉన్నాయి.దేశం నలుమూలల నుండి, విదేశాల నుండి వచ్చే భక్తులను హృదయపూర్వకంగా స్వాగతించాలని స్థానిక నివాసితులను కోరారు. ప్రతి వారం వివిధ ప్రదేశాలలో పండుగ జరుగుతున్నందున, ప్రతి ప్రాంతంలో తగినంత నీటి సరఫరాను నిర్ధారించాలని మంత్రి అధికారులను కోరారు. అవసరమైతే, రోజుకు రెండుసార్లు నీటి సేవలను అందించాలని సూచించారు. నగరం అంతటా ఒకేసారి బహుళ వేడుకలను నిర్వహించడం వల్ల కలిగే సవాళ్లను ఆయన గుర్తించినప్పటికీ, వివిధ దేవాలయాలలో జరిగే అస్థిరమైన కార్యక్రమాలు ఈ సమస్యలలో కొన్నింటిని తగ్గిస్తాయని పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు.పోలీసుల నుండి భద్రతా చర్యలను ముమ్మరం చేయాలని ఆయన సూచించారు. 3,600 దేవాలయాలలో ఉత్సవాలను ప్లాన్ చేయడానికి రాష్ట్ర స్థాయి అధికారులతో ముందస్తు సమీక్ష తర్వాత, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారుల సహకారం చాలా అవసరమని మంత్రి ప్రభాకర్ హైలైట్ చేశారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట్, లాల్ దర్వాజాతో సహా ప్రతి ఆలయంలో వారానికి ప్రత్యేక వేడుకలు జరుగుతాయి. జోగినుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని మంత్రి పునరుద్ఘాటించారు. బోనాల సజావుగా రవాణాను నిర్ధారించడం అత్యంత ప్రాధాన్యత అని, ముఖ్యంగా రద్దీ తక్కువగా ఉన్న సమయాల్లో విఐపి సందర్శనల విషయంలో అని పేర్కొన్నారు. చరిత్రలో నిలిచిపోయే చిరస్మరణీయమైన సంఘటనను సృష్టించాలనే లక్ష్యంతో, దక్కన్ మానవ్ సేవా సమితి వంటి అన్ని సమాజ సభ్యులు, సంస్థలు వేడుకల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

## ఒకే బైక్‌పై 8 మంది స్టంట్స్.. అరెస్ట్ చేసిన పోలీసులు



హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా ఒకే బైక్‌పై నిర్లక్ష్యంగా ప్రయాణించిన ఎనిమిది మంది వ్యక్తులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు పరిధిలోని గగన్‌పహాడ్ సమీపంలో ఈ నిర్లక్ష్యపు చర్య జరిగింది. ఈ చర్య వీడియో వైరల్ అయిన తర్వాత, అధికారులు ఆ గుంపును పట్టుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో పాల్గొన్న రైడర్లలో కొందరు మైనర్లు ఉన్నారని తేలింది. విన్యాసాలు చేసిన వారిని పట్టుకుని ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని పోలీసులు తెలిపారుహైదరాబాద్‌లో కార్లు విన్యాసాలుఅంతకుముందు, శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ (%వాబ్వతీ =అఅస్త్ర =శ్రుఃస%) పై రెండు లగ్జరీ కార్లు ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ కనిపించాయి. ఇది రోడ్డు భద్రతపై ఆందోళనలను రేకెత్తించింది. ఔటర్ రింగ్ రోడ్డుపై కార్లు నిర్లక్ష్యంగా కొట్టుకుపోతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. డ్రైవర్ తమను, పాదచారులను, ఇతర వాహనదారులను ప్రమాదంలో పడేసే విన్యాసాలు చేస్తున్నాడు. ఇలాంటిదే మరొక సంఘటన, హైదరాబాద్‌లోని రద్దీగా ఉండే రోడ్లపై అబ్బాయిల బృందం ప్రమాదకరమైన బైక్ విన్యాసాలు చేస్తున్నట్లు చూపించే వీడియో ఇటీవల బయటపడింది. పీవీఎన్ఆర్(%భాఎచీ= జుఇజూతీవం ఎఅస్త్రప్రఖ్యుఎ%) ఎక్స్‌ప్రెస్‌వే కింద ఉన్న రోడ్లపై రాజేంద్ర నగర్‌లో ఈ నిర్లక్ష్యపు విన్యాసాలను చిత్రీకరించారు. వీడియోలో, ఒక అబ్బాయి బైక్ నడుపుతూ ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఒక స్నేహితుడు ఈ మొత్తం చర్యను చిత్రీకరిస్తున్నాడు. ఈ సంఘటన ఆన్‌లైన్‌లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. హైదరాబాద్‌లో ఇటువంటి ప్రమాదకరమైన విన్యాసాల సంఘటనలు పెరుగుతున్నాయి, ఇందులో బైక్‌లు, కార్లు రెండూ పాల్గొంటున్నాయి.

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి..!



నాగర్ కర్నూల్,: నిరుపేద విద్యార్థులు వారి తల్లిదండ్రులు కుటుంబ పోషణ కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి ఇష్టపడుతూ చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి సతీమణి సరితతో కలిసి స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు తరగతి గది నుంచే విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ఈ చిన్నారుల భవిష్యత్తు పట్ల మన అందరి బాధ్యత ఉందని ఎమ్మెల్యే సతీమణి డా. సరిత అన్నారు. కూచుకుళ్ల ఫౌండేషన్ తరపున ఈ సేవా కార్యక్రమం విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తిని పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల హత్య కేసులో సంచలన విషయాలు



%హైదరాబాద్: జీడిమెట్ల హత్య కేసుల) సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎనిమిది నెలల క్రియేత బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో శివతో పరిచయం ఏర్పడింది. పదో తరగతికే ప్రేమ ఏంటని తల్లి మందలించింది. దీంతో బాలిక వారం క్రితం శివతో వెళ్లిపోయింది. బాలిక తల్లి ఫిర్యాదుతో జీడిమెట్ల పీఎస్‌లో కేసు నమోదైంది. మూడ్రోజుల క్రితం బాలిక తిరిగి ఇంటికి వచ్చింది. తల్లి అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి ప్లాన్ చేసింది. ప్రియుడు శివ సోమవారం సాయంత్రం నల్గొండ నుంచి జీడిమెట్లకు వచ్చాడు. ఇంట్లో అంజలి పూజ చేస్తుండగా శివ వెనుక నుంచి దాడి చేశాడు. అనంతరం శివ బెడ్‌షీట్‌తో అంజలి ముఖాన్ని కప్పాడు. బాలిక సుత్తితో తల్లి తలపై కొట్టింది. శివ తమ్ముడు యశ్వంత్ కత్తితో పీక కోశాడు. అంజలి చాకలి ఐలమ్మ మునిమనవరాలు అని మృతురాలి సోదరి కన్నీరుమున్నీరైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

### సమాచార హక్కు చట్టం సాధన
## జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా రవి



నల్లగొండ టౌన్,(విజయక్రాంతి): నల్లగొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా చిల్కాపురం గ్రామం తిరుమలగిరి సాగర్ మండలం కు చెందిన బైరు రవి ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికయ్యారు. ఈ నియామక పత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడైన డాక్టర్ చంటి ముదిరాజ్ బైరు రవి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బైరు రవి మాట్లాడుతూ... నామీద నమ్మకంతో ఆర్టిఐ బాధ్యతలు అప్పగించినందుకు చంటి ముదిరాజ్ కి నా యొక్క నియామకానికి సహకరించిన జనరల్ సెక్రెటరీ సిద్ధం వెంకన్న కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముగిసిన యుద్ధం



టెహ్రాన్: ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధంముగిసింది. 11 రోజుల యుద్ధం ముగిసినట్లు టెహ్రాన్ అధికారిక న్యూస్ ఛానెల్ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిం దని ఇరాం స్పష్టం చేసింది. కాల్పుల విరమణకు ఇరాన్- ఇజ్రా యెల్ అంగీకరించినట్లు ట్రంప్ తెల్లవారుజామున ప్రకటించారు. యుద్ధ విరమణకు ఇరాన్- ఇజ్రాయెల్ అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించగా ఇరాన్ ధ్రువీకరించింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంం ప్రకటించిన కొన్ని గంటల తర్వాత, మంగళవారం తెల్లవారుజామున టెహ్రాన్‌లో వరుస శక్తివంతమైన పేలుళ్లు సంభవించాయి.ఈ కాల్పుల విరమణ అమెరికాతో కూడిన పూర్తి స్థాయి యుద్ధంగా మారే ప్రమాదం ఉందని బెదిరిస్తున్న ఈ సంఘర్షణకు అధికారిక ముగింపు తెస్తుందని డొనాల్డ్ ట్రంప్( %ణశీఖ్రీస ుతీబఎజూ%) ప్రకటించారు. కాల్పుల విరమణ ఉదయం 4:00 గంటలకు అమల్లోకి రావడానికి కేవలం గంట ముందు, అంటే తెల్లవారుజామున 3:00 గంటల ప్రాంతంలో ఇరాన్ రాజధాని ఉత్తర, మధ్య ప్రాంతంలో పేలుళ్లు సంభవించడంతో యుద్ధ విమానాలు తలపైకి దూసుకుపోయాయి. కాల్పుల విరమణ ఒప్పందంపై ఇంకా ఒప్పందం లేదని టెహ్రాన్ ముందుగా చెప్పింది. ప్రధాన శత్రువుల మధ్య పోరాటం 12వ రోజుకు చేరుకుంది. అయితే, తరువాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి(%×త్రీుఅఖ్రుఅ ఖీశీతీవఅస్త్రఅ వీఱఅఅర్వతీ ూవఎవస ూఎఖ్రం ూతీఖ్రస్త్రష్ట్రఎష్ట్రఅ%) కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని సూచించాడు. ఇప్పటివరకు, కాల్పుల విరమణ ఒప్పందంపై ఇజ్రాయెల్ నుండి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదన్నారు. ఇరాన్‌పై ఇకపై దాడులు జరిగితే అమెరికా చింతిస్తుందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కూడా హామీ ఇచ్చింది

# చెంగల్‌పట్టు, చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో భారీ దోపిడీ..



-గుత్తి : ముంబై నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైల్లు చెన్నై ఎగ్మోర్ ట్రైన్ (17654)లో దొంగలు హల్చల్ చేశారు. ఈరోజు తెల్లవారుజామున ఏపీలోని అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని దుండగులు భారీ దోపిడీకి పాల్పడ్డారు. దుండగులు రైలు బోగీల్లోకి ప్రవేశించి.. ప్రయాణికులను బెదిరించి నగదు, బంగారు ఆభరణాలు దోచుకున్నారు. ఈ ఘటనపై బాధిత ప్రయాణికులు రేణిగుంట రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో గుత్తి ఆర్ఎస్‌కు చెందిన నాగలక్ష్మి అనే మహిళ నుంచి 2.7 తులాల మాంగళ్య గొలుసును అపహరించుకు వెళ్లారు. కసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గుత్తి రైల్వే జంక్షన్ సమీపంలోని కర్నూలు జిల్లా రామలింగాయపల్లి-పెండేకల్లు రైల్వే స్టేషన్ల మధ్య పుదుచ్చేరి-కాచిగూడ వెళ్లే చెన్నై ఎగ్మోర్ (17654) ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి జరిగింది. క్రాసింగ్ కోసం రామలింగయ్య పల్లి రైల్వే స్టేషన్‌లో ఎగ్మోర్ ట్రైన్ ఆగగా.. రైలులోకి దుండగులు చొరబడి దోపిడి చేవారు. ఈ ఘటనలో దివ్యభారతి అనే ప్యాసింజర్ మెడలో ఉన్న 30 గ్రాముల బంగారు గోలుసును లాక్కెళ్లారని తెలుస్తోంది. బాధితులు డోన్ రైల్వే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ హఠాత్ పరిణామంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో రైలు ప్రయాణాల్లో ప్రయాణికుల భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది.

## 369 కేజీలు గంజాయి స్వాధీనం



నక్కపల్లి (అనకాపల్లి) : అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో వేంపాడు టోల్ ప్లాజా వద్ద మంగళవారం పెద్దఎత్తున గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్‌పి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు వ్యక్తులు రెండు కార్లలో గంజాయితో డిల్లీకి బయలుదేరారన్న సమచారంతో సిఐ కె.కుమారస్వామి, ఎస్సై సన్నిబాబు. ఇతర సిబ్బందితో టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈక్రమంలో అనుమానాస్పదంగా ఉన్న రెండు కార్లను ఆపేందుకు ప్రయత్నించగా.. వారు వారు తప్పించుకుని నక్కపల్లి వెళ్లారని వారిని ఎస్ఐ సన్నిబాబు వెంబడించి.. వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ పరారీ కాగా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నరేంద్ర పట్టుబడ్డాడు. కార్లతో పాటు గంజాయి స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. కాగా నిందితులు తప్పించుకునే క్రమంలో పలు వాహనాలను ఢ కొట్టారని వారిలో వైబోయిన శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడటంతో ఆయనకు 50పడకల ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి.. మెరుగైన వైద్యం కోసం తుని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించామన్నారు.

### ఆంధ్ర యూనివర్సిటీ

## లా విద్యార్థి అరుదైన ఘనత



ఎంవిపి కాలనీ: ఆంధ్ర యూనివర్సిటీ లా విద్యార్థి కొండేటి సోమ శేఖర్ అరుదైన ఘటన సాధించాడు. దేశవ్యాప్తంగా నిర్వహించినపోటీతత్వ పరీక్షలో అసాధారణమైన విజయాన్ని సాధించి.. ఆంధ్ర యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీసంయుక్తంగా నిర్వహించే కామన్(సెంట్రల్) యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష %-% పీజీ 2025) లో శేఖర్ లా విభాగంలో 155 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మూడవ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీల మెరిట్ ఆధారిత కౌన్సిలింగ్ ప్రక్రియలో కొండేటి సోమ శేఖర్ ఏడు కేంద్ర విశ్వవిద్యాలయాల్లో జనరల్ కేటగిరీలో టాప్ ర్యాంకులు సాధించడం గమనార్హం. కొండేటి సోమ శేఖర్ సాధించిన ప్రధాన ర్యాంకులు ఇలా ఉన్నాయి:కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ %-% జనరల్ కేటగిరీ: 4వ ర్యాంక్‌కేరళ సెంట్రల్ యూనివర్సిటీ %-% జనరల్ కేటగిరీ: 6వ ర్యాంక్‌తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ %-% జనరల్ కేటగిరీ: 8వ ర్యాంక్‌కాశ్మీర్ సెంట్రల్ యూనివర్సిటీ %-% జనరల్ కేటగిరీ: 8వ ర్యాంక్‌పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీ %-% జనరల్ కేటగిరీ: 14వ ర్యాంక్‌డా. హరిసింగ్ గౌర్ సెంట్రల్ యూనివర్సిటీ, మధ్యప్రదేశ్ %-% జనరల్ కేటగిరీ: 42వ ర్యాంక్‌సౌత్ బీహార్ సెంట్రల్ యూనివర్సిటీలులో జనరల్ కేటగిరీలో మెరిట్ లిస్టులో స్థానంఈ ర్యాంకులతో కొండేటి సోమ శేఖర్‌కు 7 సెంట్రల్ యూనివర్సిటీల నుండి ఎల్.ఎల్.ఎమ్ ప్రవేశానికి అవకాశం లభించింది. శేఖర్ పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీని ఎంపిక చేసుకొని ఎల్.ఎల్.ఎమ్‌కు ప్రవేశం పొందారు.

### తల్లి అంజనాదేవి అస్వస్థత..

## హైదరాబాద్‌కు బయల్దేరిన పవన్



హైదరాబాద్ : ఏపీ కేబినెట్ సమావేశం నుంచి ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మధ్యలోనే వెళ్లిపోయారు. తన తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారన్న సమాచారం అందడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈ ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి పవన్ కూడా హాజరయ్యారు. సమావేశం జరుగుతుండగా, హైదరాబాద్‌లో ఉంటున్న ఆయన తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైనట్టు పవన్‌కు సమాచారం అందింది. దీంతో వెంటనే ఆయన ముఖ్యమంత్రికి ఈ విషయం తెలిపారు. అనంతరం పవన్ కేబినెట్ సమావేశం నుంచి బయటకు వచ్చి నేరుగా గన్నవరం ఎయిర్ పోర్టుకు పయనమయ్యారు. పవన్ వెళ్లిపోయిన తర్వాత మిగిలిన మంత్రులతో కేబినెట్ సమావేశం యథావిధిగా కొనసాగింది.

## కాల్పుల విరమణకు ఇరాన్, ఇజ్రాయిల్‌లు అంగీకారం

టెహ్రాన్ : మధ్యప్రాచ్యంలో ఆందోళనలకు దారితీసిన 12 రోజుల యుద్ధానికి ఇజ్రాయిల్, ఇరాన్‌లు ముగింపు పలికాయి. ఇజ్రాయిల్‌తో యుద్ధంలో కాల్పుల విరమణ ప్రారంభమైందని ఇరాన్ అధికారిక మీడియా మంగళవారం ప్రకటించింది. ఇరాన్ నుండి కొత్త క్షిపణి దాడి గురించి ఇజ్రాయిల్ ప్రజలను హెచ్చరించిన కొద్ది సేపటి అనంతరం ఇరాన్ నుండి ఈ ప్రకటన వెలువడింది. చివరి నిమిషం వరకు తమ దేశం కోసం పోరాడిన టెహ్రాన్ సాయుధ దళాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ”ఇజ్రాయిల్ దురాక్రమణను అడ్డుకునేందుకు మన శక్తివంతమైన సాయుధ దళాల సైనిక కార్యకలాపాలు చివరి నిమిషం వరకు ఉదయం 4.00 గంటల వరకు కొనసాగాయి. ప్రియమైన దేశాన్ని, ప్రజలను చివరి రక్తపు బొట్టువరకు రక్షించేందుకు సిద్ధంగా వున్న మరియు శత్రువుల దాడికి చివరి నిమిషం వరకు ప్రతిస్పందించిన మా సాయుధ దళాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను” అని పేర్కొన్నారు. ఇరాన్‌తో కాల్పుల విరమణ కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఇజ్రాయిల్



అంగీకరించిందని అధ్యక్షుడు నెతన్యాహూ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రంప్ సమన్వయంతో ఇరాన్‌తో ద్వైపాక్షిక కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ అంగీకరించిందని అన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ లక్ష్యంగా టెహ్రాన్ చివరి క్షిపణి దాడిని చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ఇరాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ సైతం వైమానిక దాడులు చేపట్టిన తర్వాత ఇరు పక్షాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరిస్తున్నట్లు ప్రకటించాయి.

### శ్రీకాళహస్తిలోని బాలుర

## హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్



తిరుపతి: శ్రీకాళహస్తిలోని బీసీ బాలుర హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అయ్యింది. 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. విద్యార్థులను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలిచి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులను ఆర్డీవో భానుప్రకాష్ పరామర్శించారు.

## లారీ బీభత్సం.. ముగ్గురు మృతి



ఎంవిపి కాలనీ(విశాఖ) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్లో సోమవారం రాత్రి లారీ బీభత్సం సృష్టించింది. లంకెలపాలెం కూడలి వద్ద సిగల్‌లో ఆగి ఉన్న వాహనాలపై గాజువాక నుండి అనకాపల్లి వైపు వెళుతున్న ఓ లారీ అతివేగంగా వచ్చి వాహనాలను ఢీ కొట్టింది. దీంతో మూడు కార్లు 10 ద్విచక్ర వాహనాలు తీవ్రంగా ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనలో అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లి రింగు రోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్య నాయుడు (55), బొబ్బిలికి చెందిన ఎర్రప్పుడు (30) సంఘటన స్థలంలోని మృతి చెందారు. 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో ఏడుగురు అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, తొమ్మిది మందిని అగనంపూడి ఆసుపత్రిలోనూ చికిత్స పొందుతున్నారు. సంఘటనపై పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్లాస్టిక్ భూతం

### హెచ్చరిస్తున్న పర్యావరణ నిపుణులు, మేధావులు

న్యూఢిల్లీ : ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ భూతం ఒకటి. రోజురోజుకూ దీని ఉత్పత్తి, వినియోగం పెరిగిపోతున్నది. ప్రభుత్వాల నుంచి నియంత్రణ కరువైంది. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. వినియోగంలో అగ్రస్థానంలో ఉన్న అమెరికా ప్లాస్టిక్ నియంత్రణకు అడ్డం పడుతోంది. పర్యావరణ ఒప్పందాల నుంచి ఏకపక్షంగా వైదొలిగి ప్రపంచానికే నష్టం కలగజేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల విడుదల, ప్లాస్టిక్ వినియోగం.. భారత్‌లోనూ అధికంగా ఉండటంపై పర్యావరణవేత్తలు, మేధావులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనీ, దీనిపై ప్రభుత్వాలు కఠినమైన విధానాలను రూపొందించాలని సూచిస్తున్నారుటాప్-10 దేశాలు ఇవే..ప్రపంచవ్యాప్తంగా 50,702 మున్సిపాలిటీల నుంచి సేకరించిన 2020 డేటా ఆధారంగా సైన్స్ జర్నల్ నేచర్‌లో ప్రచురించిన సెప్టెంబర్ 2024 అధ్యయనం ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ ఉద్గారిణిగా ఉంది. దీని ప్రకారం.. వార్షిక ప్రపంచ ప్లాస్టిక్ వ్యర్థ ఉద్గారాలలో 52.1 మిలియన్ టన్ (ఎంటి)కి గానూ భారత్ 9.3 ఎంటి (20 శాతం) వాటాను కలిగి ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో నైజీరియా (3.5 ఎంటి), ఇండోనేషియా (3.4 ఎంటి), చైనా (2.8 ఎంటి), పాకిస్తాన్ (2.6 ఎంటి), బంగ్లాదేశ్ (1.7 ఎంటి), రష్యా (1.7 ఎంటి), బ్రెజిల్ (1.4 ఎంటి), థారులాండ్ (1 ఎంటి), కాంగో (1 ఎంటి)లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయిమన దేశంలఢిల్లీ-హర్యానా సరిహద్దులోని టిక్రి కలాన్ వద్ద ఉన్న 250 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ప్లాస్టిక్ బజార్‌లో.. ప్లాస్టిక్ స్క్రాప్‌లతో నింపబడి ఉన్న తెల్లటి పిపి రఫియా సంచుల ఎత్తైన దిబ్బలున్నాయి. భారత్‌లోని ప్రతి జిల్లా నుంచీ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇక్కడకు వస్తాయని పివిసి, ప్లాస్టిక్ వ్యర్థ డీలర్ల సంఘం కార్యాలయ కార్యదర్శి విజరు వర్మ చెప్పారు. 10-15 టన్నుల సామర్థ్యం కలిగిన 30 నుంచి 50 ట్రక్కుల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రతి రోజూ వస్తాయని శర్మ తెలిపారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల గణాంకాలు చెప్పినదాని కంటే ఎక్కువే ఉంటాయనీ, రోజుకు 200-250 ట్రక్కులు వస్తాయని కొందరు వ్యాపారులు చెప్తున్నారు. దీన్ని బట్టి టిక్రీ కలాన్ వద్ద భారీ అనధికారిక మార్కెట్ నడుస్తున్నదని తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల (యుటిలు) నుంచి కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిసిపిబి) 2022 విశ్లేషణలో.. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) భారత్‌లో 12 శాతం ప్లాస్టిక్ మాత్రమే రీసైకిల్ చేయబడుతుందని, దానిలో 20 శాతం కాలిపోతుందనీ, 70 శాతం గణనీయమైన స్థాయిలో లెక్కించబడలేదని వివరించింది. సింహభాగం ప్లాస్టిక్ లెక్కల్లోకి రావటం లేదుభారత్‌లో 5.8 ఎంటి ప్లాస్టిక్ బహిరంగంగా కాల్చబడుతున్నది. ఇది విషవాయువుల విడుదలకు కారణమవుతున్నది. 3.5 ఎంటి ప్లాస్టిక్ పర్యావరణంలోకి విడుదలై, అది చివరగా మహాసముద్రాల్లో కలుస్తున్నది. భారత్‌లో ఉత్పత్తి అయ్యే మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 27.8 ఎంటిలు అని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. 2022లో సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం భారత్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల భూతం భయపెట్టిస్తున్నది. ఇక్కడ 12.3 శాతం ప్లాస్టిక్ రీసైకిల్ అవుతున్నది. 19.8 శాతం కాల్చబడుతున్నది. 67.9 శాతం లెక్కల్లోకి రావటం లేదు. లోక్‌సభలో భారత ప్రభుత్వం తెలిపిన సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) సమాచారం ప్రకారం.. 2019 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి 3.36 ఎంటిలుగా ఉన్నది. ఆ తర్వాత 2020లో 3.47 ఎంటిలు, 2021లో 4.13 ఎంటిలు, 2022లో 3.9 ఎంటిలు,2023లో 4.34 ఎంటిలుగా ఉన్నది. భారత్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేసే రాష్ట్రాల్లో ఏడాదికి 0.782 ఎంటిలతో తమిళనాడు టాప్‌లో ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (0.528 ఎంటి), ఢిల్లీ (0.403 ఎంటి), మహారాష్ట్ర (0.395 ఎంటి), కర్ణాటక (0.360 ఎంటి)లు ఉన్నాయి. తక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేసే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సిక్కిం ఏడాదికి కేవలం 84.64 టన్నుల వాటాతో ముందు వరుసలో ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో నాగాలాండ్ (342.89 టన్నులు), త్రిపుర (347.3 టన్నులు), అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్ (744 టన్నులు), లఢక్ (860.5 టన్నులు) ఉన్నాయిజిడిపిలో ప్లాస్టిక్ పరిశ్రమ వాటా 1.4 శాతం2023 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో రూ.3.5 లక్షల కోట్లుగా అంచనా వేయబడిన ప్లాస్టిక్ పరిశ్రమ.. 2028 ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కోట్లకు చేరవచ్చని అంచనా. ఇది 30 వేల ప్రాసెసింగ్ యూనిట్లకు నిలయంగా ఉన్నది. వాటిలో ఎక్కువ భాగం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలే కావటం గమనార్హం. ఇవి 40 లక్షల మందికి పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నాయి. జిడిపిలో 1.4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ సుమారు 1.07 లక్షల కోట్ల విలువైన ప్లాస్టిక్‌లను ఎగుమతి చేసిందని ప్లాస్టిక్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రమోషన్ కౌన్సిల్ తెలిపిందితలసరి ప్లాస్టిక్ వినియోగం 13 కేజీలుప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉన్నది. అమెరికా మొదటి స్థానంలో ఉన్నది. తలసరి ప్లాస్టిక్ వినియోగం 13కిలోలుగా ఉన్నది. ఇది ప్రపంచ సగటు 30 కిలోలతో పోలిస్తే తక్కువే అయినా.. ప్రమాదకరమేనని అంటున్నారు. భారత్.. ఒక వ్యక్తికి ఒక రోజుకు 0.054 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేస్తున్నది. ఇది ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, నియంత్రణలో భారత అసమర్థతను బహిర్గతం చేస్తునప్లాస్టిక్ ప్రమాదకరప్లాస్టిక్ ఇతర పదార్థాలు, వస్తువులలాగా అంత త్వరగా భూమిలోనో, నీటిలోనో కలిసిపోదు. ఇది నశించాలంటే చాలా ఏళ్ల సమయం పడుతుంది.

### పోక్సో చట్టం కింద ప్రభుత్వ

## ఉపాధ్యాయుడు అరెస్ట్..

### హిమాచల్ ప్రదేశ్‌లో ఘటన

%సిమ్లా : 24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఉపాధ్యాయుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. వివరాల ప్రకారం.. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలామందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు. విద్యాశాఖ సైతం వెంటనే స్పందించిందని, నిందితుడు (శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్ -టిజిటి)ని తక్షణమే సస్పెండ్ చేసిందని అధికారులు తెలిపారు. 'తీవ్రమైన మరియు సున్నితమైన సమస్య'గా పేర్కొంటూ పాఠశాల డైరెక్టర్.. ఈ ఘటనపై వెంటనే విచారణ జరపాలని డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు.





## చెలరేగిన బెన్ డకెట్.. తొలి టెస్టులో భారత్ ఓటమి

లీడ్స్: అండర్సన్- తెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓటమిపాలైంది. టీమ్ఇండియా నిర్దేశించిన 371 పరుగుల లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ బెన్ డకెట్ (149బీ 170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్) భారీ శతకం బాదాడు. జాక్ క్రాలీ (65), జో రూట్ (53లిబీ 84 బంతుల్లో 6 ఫోర్లు) హాఫ్ సెంచరీలు సాధించారు. బెన్ స్టోక్స్ (33బీ 51 బంతుల్లో 4 ఫోర్లు) రాణించాడు. చివర్లో జేమీ స్మిత్ (44లిబీ 55 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, శార్దూల్ ఠాకూర్ 2, రవీంద్ర జడేజా ఒక వికెట్ పడగొట్టారురెండో ఇన్నింగ్స్‌లో 21/0 ఓవర్‌నైట్ స్కోరుతో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. తొలి సెషన్‌లో ఒక్క వికెట్టూ కోల్పోకుండా 96 పరుగులు చేసింది. రెండో సెషన్‌లో ఆతిథ్య జట్టు 152 పరుగులు చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. జాక్ క్రాలీ, తర్వాత వచ్చిన ఓలీ పోప్ (8)ని ప్రసిద్ధ్ కృష్ణ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. క్రాలీ, డకెట్ తొలి వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన డకెట్ 121 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. సెంచరీ తర్వాత మరింత జోరు పెంచి ఆడాడు. అయితే, టీ విరామానికి ముందు డకెట్, హ్యారీ బ్రూక్ (0)లను శార్దూల్ ఠాకూర్ వరుస బంతుల్లో ఔట్ చేయడంతో భారత్ పోటీలోకి వచ్చింది. అయితే, స్టోక్స్, రూట్ నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. జడేజా బౌలింగ్‌లో స్టోక్స్ వెనుదిరిగినా రూట్, జేమీ స్మిత్ జట్టును విజయతీరాలకు చేర్చారు.



## టీమ్ఇండియా చెత్త రికార్డు.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలి జట్టుగా..

: ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓటమిపాలైంది. భారత్ నిర్దేశించిన 371 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ జట్టు 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ ఓటమితో టీమ్ఇండియా ఓ చెత్త రికార్డు మూటగట్టుకుంది. ఒక టెస్టు మ్యాచ్‌లో ఐదు సెంచరీలు చేసి ఓటమిపాలైన తొలి జట్టుగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు ఐదు సెంచరీలు చేసిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్ రెండు (134, 118).. యశస్వి జైస్వాల్ (101), శుభ్‌మన్ గిల్ (147), కేఎల్ రాహుల్ (137) శతకాలు చేశారు. అంతకు ముందు ఈ చెత్త రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉండేది. 1928/29లో జరిగిన యాషెస్ మ్యాచ్‌లో 4 సెంచరీలు చేసినప్పటికీ ఆ జట్టు ఓడిపోయింది.

## : ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్ విజేతగా నీరజ్ చోప్రా



చెక్ రిపబ్లిక్: భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా మరోసారి అదిరే ప్రదర్శన చేశాడు. 64వ ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్ మీట్‌లో 85.29 మీటర్ల ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. ఇటీవలే పారిస్ డైమండ్ లీగ్‌ను గెలుచుకున్న నీరజ్.. తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ గోల్డ్ లెవెల్ ఈవెంట్‌లో భాగంగా ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. దీంతో నీరజ్ వరుసగా రెండు టోర్నీలు గెలిచినట్లైంది. తొలి ప్రయత్నంలో 83.45 మీటర్లు విసిరిన నీరజ్, రెండో ప్రయత్నంలో ఫౌల్ అయ్యాడు. మూడో ప్రయత్నంలో 85.29 మీటర్లు టాప్‌లోకి దూసుకొచ్చాడు. అనంతరం వరుసగా 82.17, 81.01 మీటర్లు విసరగా, చివరి ప్రయత్నంలో ఫౌల్ అయ్యాడు. 84.12 మీటర్లు విసిరిన దోవ్ స్మిత్ రెండో స్థానంలో నిలవగా, అండర్స్ పీటర్ 83.63 మీటర్లతో మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇటీవలే దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ తొలిసారి 90 మీటర్ల మార్క్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొనడం నీరజ్‌కు ఇదే తొలిసారి. గాయంతో గత రెండు సీజన్లలో పోటీకీ దూరంగా ఉన్నాడు. ఇక నీరజ్ కోచ్ జాన్ జెలెజ్నీ ఈ టోర్నీని ఏకంగా తొమ్మిదిసార్లు గెలవడం గమనార్హం.



## శాన్‌ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌దే విజయం

: మేజర్ లీగ్ క్రికెట్ ) 2025లో భాగంగా డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం వేదికగా ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ శాన్‌ఫ్రాన్సిస్కో యునికార్న్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో శాన్‌ఫ్రాన్సిస్కో జట్టు 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ ప్రారంభించిన శాన్‌ఫ్రాన్సిస్కో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. బ్యాటర్లలో మ్యాథ్యూ షార్ట్(91), జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ 4) రాణించాడు. ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ బౌలర్లలో పొలార్డ్ 2, నవీన్ ఉల్ హక్ నోస్తూష్ కెన్జిగే చెరో వికెట్ తీసుకున్నారు. 247 పరుగుల విజయలక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 199 రన్స్ మాత్రమే చేయగలిగింది. దీంతో శాన్‌ఫ్రాన్సిస్కో జట్టు 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ బ్యాటర్లలో క్వింటన్ డికాక్ (70), మొనాక్ పటేల్ (60) రాణించారు. శాన్‌ఫ్రాన్సిస్కో బౌలర్లలో జేవియర్ బార్ట్‌లెట్, రొమారియో షెఫర్డ్ చెరో రెండు, హారీస్ రవూఫ్, లియామ్ ప్లంకెట్ చెరో వికెట్ తీసుకున్నారు.



## రో-కో శకం నుంచి జై-శు శకంలోకి

టీమ్ఇండియా దిగ్గజ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీఇటీవలే తమ టెస్ట్ కెరీర్‌కు ఒకరి తర్వాత మరొకరు కొన్ని రోజుల వ్యవధిలోనే వీడ్కోలు పలికారు. తర్వాత భారత సెలక్టర్లు యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం గిల్ సేన ఇంగ్లాండ్ టూర్‌లో ఉంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. మొదటిరోజు ఆట ముగిసే సమయానికి టీమ్ఇండియా 359/3 స్కోరుతో పటిష్ట స్థితిలో ఉందిఓపెనర్‌గా వచ్చిన జైస్వాల్159 బంతులు ఎదుర్కొని 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో అలరించాడు. 175 బంతుల్లో 127 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. గిల్ కూడా ఇప్పటివరకు తన ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు 1 సిక్స్ బాదాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. టెస్ట్ క్రికెట్‌లో టీమ్ఇండియా ప్రయాణం.. రో-కో (రోహిత్ శర్మ, కోహ్లీ) శకం నుంచి... జై-శు (జైస్వాల్, శుభ్‌మన్ గిల్) శకంలోకి చేరుకుందంటూ పోస్టులు పెడుతున్నారు. మొదటిరోజు ఆటలో భాగంగా హ్యాండ్స్ క్రాంప్స్‌నకు గురైన జైస్వాల్‌కు ఫిజియో సపర్యలు చేస్తుంటే.. శుభ్‌మన్ గిల్ స్వయంగా తన చేతులతో అరటిపండు తినిపిస్తున్న ఫొటోను షేర్ చేసుకుంటున్నారు. మొదటిరోజు ఆటలో సత్తా చాటిన టీమ్ఇండియా.. రెండోరోజూ అదే రీతిలో రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇంగ్లండ్ టూర్‌లో టీమ్ఇండియా విజయంతో శుభారంభం చేయాలని ఆకాంక్షిస్తున్నారు. ల

## అంతర్జాతీయ హాకీకి లలిత్ వీడ్కోలు



దిల్లీ: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత లలిత్ ఉపాధ్యాయ అంతర్జాతీయ హాకీకి వీడ్కోలు పలికాడు. 2014 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన ఈ ఫార్వర్డ్.. 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్ కాంస్యం గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఐరోపా ప్రొ హాకీ లీగ్‌లో ఆదివారం బెల్జియంతో మ్యాచ్ ముగిసిన అనంతరం లలిత్ వీడ్కోలు గురించి వెల్లడించాడు. "చిన్న గ్రామం నుంచి నా ప్రయాణం మొదలైంది. ఒలింపిక్ పోడియంపై నిలవడాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటా. భారత్ విజయాల్లో నా వంతు పాత్ర పోషించడం ఎంతో గర్వంగా ఉంది" అని లలిత్ చెప్పాడు. జూన్ 15న ఆస్ట్రేలియాతో ఆడిన మ్యాచే లలిత్ కెరీర్‌లో చివరిది. మొత్తంగా 183 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అతడు 67 గోల్స్ కొట్టాడు. 2016 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ, 2017 ఆసియాకప్‌లో నాలుగేసి గోల్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. 2017 హాకీ ప్రపంచ లీగ్ ఫైనల్ టోర్నీలో కాంస్యం, 2018 ఛాంపియన్స్ ట్రోఫీలో రజతం, 2018 ఆసియా క్రీడల్లో కాంస్యం, 2018 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో స్వర్ణం లలిత్ ఖాతాలో ఉన్నాయి. 2022 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులోనూ లలిత్ సభ్యుడే. హాకీలో సేవలకు గుర్తింపుగా 2021లో అతడికి అర్జున అవార్డు దక్కింది.




### కన్నప్ప: ఫైనల్ కట్ రెడీ..
## 3 గంటల పైనే రన్‌టైమ్

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న సినిమా కన్నప్ప. ఇది కేవలం మరో పాన్ ఇండియా చిత్రం మాత్రమే కాకుండా, తెలుగు సినిమాకు ఓ ప్రెస్టిజియస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ కావడం గమనార్హం. ప్రాచీన భారతీయ ఇతిహాసాల నుంచి ప్రేరణ పొందిన ఈ సినిమా శ్రీకాళహస్తి శైవ భక్తుడైన కన్నప్ప జీవితాధారంగా రూపొందుతోంది. మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు రేపుతోందిఇక తాజా సమాచారం ప్రకారం కన్నప్ప మూవీ ఫైనల్ కట్ పూర్తయ్యింది. ఈ సినిమా ఫైనల్ రన్‌టైం 3 గంటల 2 నిమిషాలు 51 సెకన్లు గా లాక్ అయిందట. అంటే సుమారు 182 నిమి షాల పాటు ఈ చిత్రం థియేటర్‌లో నడవ నుం ది. మామూలు కమర్షియల్ సినిమాలతో పోల్చితే ఇది చాలా ఎక్కువ రన్‌టైమ్. అయితే దర్శకు లు, రచయితలు కథ నిడివిని కట్ చేయ కుండా, ఈ పాత్రకు సంబంధించిన సీన్స్ రెండో భాగంలో వస్తాయని, ఆయన స్క్రీన్ టైమ్ సుమారు 20 నిమిషాలు ఉంటుందని ఇప్పటికే విష్ణు క్లారిటీ ఇచ్చారు. ఉన్నా, ప్రేక్షకులకు ఎక్కడా బోర్ అనిపించకుండా కథ నడుస్తుందన్న కాన్ఫిడెన్స్ టీమ్‌కు ఉంది సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్‌లు ఇప్పటికే బాగా హైప్‌ఈవెంట్ కూడా సినిమాపై అంచనాలను పెంచింది.

# యామీ గౌతమ్ ని అలా లాక్ చేయొచ్చు!



సాధారణంగా నటీనటులు ఎవరైనా కథ..అందులో తన పాత్ర విని నచ్చితే ఒకే చెబుతారు. అందులో ఎక్క డైనా గందరోళం ఉందంటే తలెత్తిన సందేహాలను అడిగి తెలుసుకుంటారు.%సాధారణంగా నటీనటులు ఎవరైనా కథ..అందులో తన పాత్ర విని నచ్చితే ఒకే చెబుతారు. అందులో ఎక్క డైనా గందరోళం ఉందంటే తలెత్తిన సందేహాలను అడిగి తెలుసుకుంటారు. ఇంకా క్లారిటీగా తెలుసుకోవాలనుకుంటే? మళ్లీ నేరెట్ చేయమని దర్శకులకు చెబుతుంటారు. దర్శకులు కూడా అదే విధానంలో నేరేట్ చేస్తుంటారు. వీలైనంత వరకూ ఏ డైరెక్టర్ అయినా నేరేట్ చేయడానికే చూస్తుంటారచాలా తక్కువ మంది దర్శకులు మాత్రమే నేరేట్ చేయకుండా రాసిన స్క్రిప్ట్ ను , పాత్రను చేతుల్లో పెట్టి చదువుకుని నిర్ణయం చెప్పమంటారు. ఇది చాలా అరుదుగా జరుగుతుంది. ఇదంతా దర్శకుడిపై ఆధార పడి ఉంటుంది. కాబట్టి ఇక్కడ హీరోయిన్లు ఛాన్స్ తీసుకోవడానికి ఉండదు. కానీ యామీ గౌతమ్ మాత్రం ఛాన్స్ తీసుకునే టైప్ అని తెలుస్తోంది. యామీ గౌతమ్కి స్టోరీ నేరేట్ చేయడం కంటే రాసింది తనకు ఇచ్చేస్తా బాగా అర్థం చేసుకుంటానంటోందితన దగ్గరకు వచ్చే నిర్మాతలకు, దర్శకులకు కథను చెప్పడం కంటే చదవడానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. ఒకవేళ అందులో తన పాత్ర బలంగా ఉంటే మొత్తం స్క్రిప్ట్ చదవకుండానే ఒకే చెప్పేస్తా నంటోంది. ఆ విషయంలో స్క్రిప్ట్ ను పెద్దగా పట్టించుకోనంది. దీంతో కొంత మంది దర్శక, రచయితలకు యామినీని ఒప్పించడానికి ఇది మంచి అవకాశమే అవుతుంది.



### ప్రేమలో మునిగితే,
## తికమక అవడం ఖాయం

గత కొన్నాళ్లుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, త్రిష కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్నాయి. విజయ్, త్రిష ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని పుకార్లు బాగా వస్తున్నాయి.గత కొన్నాళ్లుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, త్రిష కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్నాయి. విజయ్, త్రిష ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని పుకార్లు బాగా వస్తున్నాయి. ఆ పుకార్లకు తగ్గట్టుగానే త్రిష రీసెంట్ గా విజయ్ పుట్టినరోజున ఇద్దరూ కలిసి దిగిన ఓ స్పెషల్ ఫోటోను షేర్ చేస్తూ దానికి హగ్ ఎమోజీని జోడించి మరీ అతనికి విషెస్ తెలిపిందిఅక్కడితో అయిపోలేదు. త్రిష షేర్ చేసిన ఆ ఫోటోకు ఆమె తల్లి కూడా లవ్ సింబల్స్ ను యాడ్ చేసి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టింది. దీంతో త్రిష, విజయ్ మధ్య ప్రేమ నడుస్తుంని అందరూ ఫిక్సై పోయారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని పలుమార్లు మీడియాలో వార్తలొచ్చినప్పటికీ ఈ విషయంపై వారిద్దరూ ఎప్పుడూ ఖండించకపోవడం గమనార్హం.అయితే ఈ రూమర్లపై ఇప్పుడు త్రిష ఇన్‌డైరెక్ట్ గా రెస్పాండ్ అయింది. ఇన్‌స్టాలో త్రిష ప్రేమపై ఓ ఓ స్టోరీ పెట్టగా ఇప్పుడు ఆ స్టోరీ హాట్ టాపిక్ గా మారింది. ప్రేమలో మునిగిపోతే, అది మిగిలిన అందరినీ తికమకకు గురిచేస్తుందని ఆ స్టోరీలో త్రిష పోస్ట్ చేసింది. త్రిష, విజయ్ ప్రేమలో ఉన్నారని వార్తలు ఎక్కువవుతున్న నేపథ్యంలోనే త్రిష ఈ స్టోరీ పెట్టిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.అయితే త్రిష, విజయ్ లవ్ లో ఉన్నారనే వార్తలు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. ఎప్పట్నుంచో ఈ గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ కలిసి ప్రయాణించడం, హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా ఆ వార్తలకు ఆజ్యం పోశాయి. త్రిష, విజయ్ కలిసి మొదటిసారిగా 2004లో గిల్లీ అనే సినిమాలో నటించగా, ఆ తర్వాత 2006లో ఆది అనే సినిమా చేశారు.



## దీపిక, మృణాల్, జాన్వీ ఒకే ఫ్రేమ్ లోనా?

మరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి.%ఐకాన్ స్టార్- అట్లీ సినిమాలో హీరోయిన్లు ఫైనల్ అయ్యారా? ముగ్గురు భామల ఎంపిక ప్రక్రియ పూర్త యిందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. బన్నీ 22వ చిత్రం ముంబైలో అధికారికంగా ప్రారంభ మైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ మొదలైందా? లేదా? అన్నది ఇంకా ఎలాంటి సమాచారం లేదు. అలాగే సిని మాలో హీరోయిన్లు ఎవరు ఎంపికయ్యారు? అన్నది కూడా రివీల్ చేయలేదు. అధికారి కంగా దీపికా పదు కొణె ఎంట్రీ ఒక్కటే ఖరారైందిమరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి. జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే ఇలా కొంత మంది పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే? మరో ఇద్దరు నాయిల్ని కూడా మేకర్స్ ఖరారు చేసినట్లు తెలిసింది. మృణాల్ ఠాకూర్ ని సెకెండ్ లీడ్ కి, థర్డ్ లీడ్ లో జాన్వీ కపూర్ ని ఎంపిక చేసినట్లు వినిపిస్తుందిఅట్లీ ఇద్దరిపై టెస్ట్ షూట్ నిర్వహించి ఎంపిక చేసాడుట. ఇదే నిజమైతే తెరంతా అందాల జాతరే. దీపిక, మృణాల్, జాన్వీ కపూర్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఆ రచ్చ ఎలా ఉంటుందో ఊహకే అందదు. ఇంత వరకూ ఈ త్రయం కలిసి నటించింది లేదు.



## వెంకీ 365 రోజులు.. 4 సినిమాలసంక్రాంతికి వస్తున్నాం

సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న విక్టరీ వెంకటేష్, రీసెంట్ గానే రానా నాయుడు వెబ్‌సిరీస్ సీజన్2తో ప్రేక్షకులను పలకరించాడు. మొదటి సీజన్ తో వెంకీ ఇమేజ్ కు జరిగిన డ్యామేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఈ సీజన్ ను మరింత జాగ్రత్తగా తెరకెక్కించారు. రానా నాయుడు2 తో ఆడియన్స్ ను అలరించిన వెంకీ ఇప్పుడు యంగ్ హీరోలకు పోటీగా సినిమాలను లైన్ లో పెట్టాడు.ప్రస్తుతం వెంకీ చేతిలో ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. అయితే వెంకీ చేతిలో ఉన్న ఈ నాలుగు సినిమాలు సంవత్సరం కాలంలో రానుండటం విశేషం. వాటిలో ముందుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న మెగా157 రానుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాలో వెంకటేష్ క్యామియో చేయనున్నాడని తెలిసిందే. ఈ మూవీ కోసం వెంకీ ఏకంగా మూడు నుంచి నాలుగు వారాల కాల్షీట్స్ కూడా ఇచ్చాడని సమాచారంమెగా157 తర్వాత అందరూ ఎంతగానో వెయిట్ చేస్తున్న త్రివిక్రమ్- వెంకటేష్ కలయికలో రూపొందే సినిమా రిలీజ్ కానుంది. త్వరలో షూటింగ్ మొదలుకానున్న ఈ సినిమా 2026 సమ్మర్ లో రిలీజ్ కానున్నట్టు తెలుస్తోంది. గతంలో వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు రైటర్ గా వర్క్ చేసిన త్రివిక్రమ్, డైరెక్టర్ గా మారాక వెంకీతో కలిసి ఒక్క సినిమా కూడా చేయలేదని అందరూ భావించగా, ఇన్నాళ్లకి వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రానుండటంతో ఈ మూవీపై అందరికీ మంచి అంచనాలు ఏర్పడ్డాయిదీంతో పాటూ వెంకటేష్ దృశ్యం ఫ్రాంచైజ్ లో భాగంగా రానున్న దృశ్యం3ను కూడా నెక్ట్స్ ఇయర్ లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడని తెలుస్తోంది. దృశ్యం, దృశ్యం2 ఒరిజినల్ వెర్షన్ మలయాళంలో తెరకెక్కగా, ఆ సినిమాలను వెంకీ తెలుగులో రీమేక్ చేశాడు. ఇప్పుడు మలయాళంలో దృశ్యం3 తెరకెక్కుతుంది. అ



## సినిమా సెట్స్‌లో వేధింపులు తగ్గాయన్న నటి

బాలీవుడ్ లో తాను లైంగిక వేధింపులకు గురి కాలేదని, అయితే తనను ఇబ్బందికి గురి చేసిన పరిస్థితులు వేరే ఉన్నాయని ఫాతిమా పేర్కొందిసినీపరిశ్రమలో లైంగిక వేధింపుల ప్రహసనంపై కొన్నేళ్లు గా చాలా చర్చ సాగింది. మీటూ ఉద్యమ సమయంలో సహచరుల వేధింపులపై కొందరు నటీమణులు ఫిర్యాదు చేయడం, అనంతరం అరెస్టులు, పోలీసుల విచారణల గురించి తెలిసిందే. కొన్నేళ్లుగా కోర్టుల పరిధిలో కేసులు రన్ అవుతున్నాయి. నాలుగైదేళ్లుగా మీటూ ఉద్యమ ప్రభావం సినీపరిశ్రమలపై ఉంది. క్రమశిక్షణా రాహిత్యం, సెట్లలో మహిళలపై దుష్ప్రవర్తన ఇప్పటి పరిస్థితుల్లో ఎలా మారాయి? అని ప్రశ్నిస్తే దానికి %-%దంగల్%-% నటి ఫాతిమా సనా షేక్ ఇచ్చిన ఆన్సర్ ఆశ్చర్యపరిచిందిఇటీవలి కాలంలో సెట్లలో లైంగిక వేధింపులు, దుష్ప్రవర్తన తగ్గాయని ఫాతిమా వెల్లడించారు. మీ టూ ఉద్యమం బాలీవుడ్‌ను మరింత జవాబుదారీగా మార్చిందని సదరు నటీమణి పేర్కొంది. సెట్స్ లో ఇప్పుడు పరిస్థితులు అదుపు తప్పడం లేదు. సమస్య ఉంటే పరిష్కరించడానికి ఒక టీమ్‌ని నియమించినందున అందరూ జాగ్రత్త పడుతున్నారు. వేధింపులపై సకాలంలో స్పందించి దర్యాప్తు చేస్తున్నందున పరిస్థితి మారింది. సెట్లో ఏదైనా ఘటన జరిగితే దానిపై ఇప్పుడు తారలు అంతా బహిరంగంగా మాట్లాడుతున్నారు. దీనివల్ల కూడా వేధింపులు తగ్గాయని ఫాతిమా సనా షేక్ అన్నారు.బాలీవుడ్ లో తాను లైంగిక వేధింపులకు గురి కాలేదని, అయితే తనను ఇబ్బందికి గురి చేసిన పరిస్థితులు వేరే ఉన్నాయని ఫాతిమా పేర్కొంది. ఇటీవల ఓటీటీ కంపెనీలు కూడా సెట్లలో వేధింపులకు చెక్ పెట్టేందుకు చేసిన కృషి అభినందనీయం... అని ఫాతిమా అన్నారు. మొత్తానికి మారిన పరిస్థితులపై ఫాతిమా తనదైన శైలిలో రివ్యూ ఇచ్చారు. అయితే సినీరంగంలో మాత్రమే కాదు..



## కిక్కిచ్చేలా.. డ్రాగన్ లీక్స్!

పాన్ ఇండియా స్థాయిలో అత్యంత భారీగా తెరకెక్కుతున్న ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో మూవీ 'డ్రాగన్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందపాన్ ఇండియా స్థాయిలో అత్యంత భారీగా తెరకెక్కుతున్న ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో మూవీ 'డ్రాగన్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే.

## నిజమైన అందాల నిధిని చూడండి



సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్.%సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. పేరుకు తగ్గట్లుగానే అందాల నిధి ఈ అమ్మడు అనిపించే విధంగా చాలా అందంగా ఉంటుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోల కారణంగా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 30 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు ఇండస్ట్రీలో మాత్రం పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకున్నాడు. ఆ తర్వాత వరుస సినిమాలు వస్తాయని ఆశించినా కూడా అదృష్టం ఈ అమ్మడికి కలిసి రాలేదుప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో కెరీర్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వచ్చే నెలలో ఈ అమ్మడు నటించిన హరి హర వీరమల్లు సినిమా విడుదల కాబోతుంది. పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏ ఎం రత్నం ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాపై చాలా అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్ పాత్రకు మంచి స్పందన వస్తుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. అంతే కాకుండా ఈ అమ్మడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ సినిమాలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమా కూడా ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ ఏడాదిలో ఈ అమ్మడికి అతి పెద్ద రిలీజ్‌లు ఉన్నాయి.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: